RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి : 13  సంచిక : 165 శుక్రవారం, అక్టోబర్ 17 2025,   పేజీలు - 8  వెల : 3/-




# ఏపీలో రూ.13,429 కోట్ల అభివృద్ధి పనులకు

# శ్రీకారం చుట్టిన ప్రధాని

- కర్నూలు సమీపంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభ
- డ్రోన్ హబ్‌గా కర్నూలు తీర్చిదిద్దుతామని మోదీ హామీ
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ప్రశంసలు



**కర్నూరు జిల్లా :** ఓర్వకల్లు సమీపంలోని నన్నూరులో నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. అక్టోబరు 16 గురువారం ఉదయం కర్నూలుకు చేరుకున్న మోదీ.. అక్కడ నుంచి ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం వెళ్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, రుద్రాభిషేకం చేశారు. అనంతరం అక్కడ ఉన్న శివాజీ స్మారకాన్ని దర్శించుకుని, నివాళి అర్పించారు. శ్రీశైలం నుంచి నన్నూరు సభకు చేరుకున్న ప్రధాని.. వర్చువల్‌గా ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం రూ.13,429 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.సభలో మోదీ తన ప్రసంగాన్ని సోదర సోదరీమణుల అంటూ తెలుగులోనే ప్రారంభించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల విజనరీ నాయకత్వం ఉందని ఆయన కొనియాడారు. అంతేకాదు, ఢిల్లీ, అమరావతి కలిసి పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు సహకారంతో ఏపీ ప్రగతిలో దూసుకెళ్తోందని మోదీ చెప్పారు. ఒకప్పుడు గ్రామాల్లో కనీసం కరెంటు ఉండేది కాదని, కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలతోనే సరిపోయేదని మోదీ తెలిపారు. గత 16 నెలలుగా ఏపీలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో గూగుల్ సంస్థ ఏర్పాటుచేసిన ఏఐ డేటా సెంటర్ గురించి మోదీ ప్రస్తావించారు.ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి సాధించాలంటే ఇంధన భద్రత కీలకమని ప్రధాని అన్నారు. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో భారత ఇంధన సామర్థ్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖలో ఏర్పాటుచేస్తోన్న గూగుల్ డేటా సెంటర్‌తో సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారబోతుందని వివరించారు. అలాగే, విశాఖను ఈ ప్రాజెక్ట్ ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని తెలిపారు. దీని ద్వారా దేశంతో పాటు ప్రపంచం మొత్తానికి సేవలు అందుతాయని మోదీ పేర్కొన్నారు. దేశాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అవసరమని, అలాగే, రాష్ట్రాభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి ఎంతో అవసరమని మోదీ చెప్పారు. ఓర్వకల్లు టు కోపర్తి మధ్య పారిశ్రామిక కారిడార్, శ్రీకాకుళం నుంచి అంగుల్ వరకు గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు వంటి ప్రాజెక్టులు చేపట్టామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభు త్వాలు ఆంధ్రప్రదేశ్ సామర్థ్యాలను విస్మరించాయని విమర్శిం చారు. ఇప్పుడు ఎన్డీయే సర్కారు చర్యలతో ఏపీ ముఖచిత్రం మారబోతుందని పేర్కొన్నారు. 2047 వికసిత్ భారత్ సంకల్పానికి స్వర్ణాంధ్రప్రదేశ్ ఎంతగానో సహకరిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఈ 21వ శతాబ్దం భారత్‌దేనని మోదీ అన్నారు. రాబోయే రోజుల్లో కర్నూలును డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని మోదీ వివరించారు. ఆపరేషన్ సింధూర్‌లో మన డ్రోన్ల సత్తా ఏంటో చూశామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఉందని, ఇక్కడ అనంత అవకాశాలతో ఏపీ యువతకు అపార శక్తి ఉందని ప్రధాని పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో

# రేవంత్ సర్కార్‌కు షాక్




**హైదరాబాద్ ::** తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు జీవోపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ షాక్ తగిలింది. అత్యున్నత న్యాయస్థానం స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారిం చేందుకు నిరాకరిస్తూ డిస్మిస్ చేసింది. హైకోర్టులో ఈ అంశం విచారణకు స్వీకరిం చలేమని తేల్చి చెప్పింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాసేపట్లో జరుగను న్న కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చిస్తారా? అనే సందేహం వ్యక్తమౌతోంది.రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు జీవోపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. రిజర్వేషన్లు 50శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదని కోర్టుకు వివరించారు. ఇందిరా సహానీ కేసులోనూ 50శాతం పరిమితి దాటొచ్చని ఉందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానానికి వివరిం చారు.రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని.. 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని వాదించారు. 3 నెలల్లో నిర్ణయం తీసుకోకపోతే బిల్లు ఆమోదం పొందినట్టేనని సుప్రీం చెప్పిందని.. సుప్రీం తీర్పు ప్రకారం బిల్లు చట్టంగా మారినట్టేనని వాదనలు బలంగా వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం గురువారం పిటిషన్ ను డిస్మిస్ చేసింది. కాగా, రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలు జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానంలో సవాలు చేసిన విషయం తెలిసిందే.

## ప్రధాని మోదీ మన అందరి భవిష్యత్తు

# కాపాడే నాయకుడు



**కర్నూరు జిల్లా :** సూపర్ జీఎస్టీ. సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. నరేంద్ర మోదీ మనందరి భవిష్యత్తును కాపాడే నేతని. సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 25 ఏళ్లుగా దేశానికి అద్భుతంగా అహర్నిశలు సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. జీఎస్టీ సంస్క రణల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు మోదీ లాంటి నేతను చూడలేదని చంద్రబాబు పేర్కొన్నారు. మాటలతో కాదు చేతలతో చూపించే నాయకుడు మోదీ అన్నారు. సూపర్ తో సూపర్ సేవింగ్.. సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.సంస్కరణలు తెచ్చిన మోదీకి ధన్యవాదాలు చెప్పారు.మనశక్తి ఏంటో ఆపరేషన్ సింధూర్‌తో మోదీ చూపించారని.. రాబోయే శతాబ్దాలకు మోదీ పునాది వేశారని చంద్రబాబు పేర్కొన్నారు. 2038నాటికి రెండో ఆర్థిక శక్తిగా ఎదుగుతామన్నారు. మాటలు కాదు, చేతల్లో చూపించే నేత అని.. ఇలాంటి నేతను తన రాజకీయ జీవితంలో చూడలేదన్నారు. చాలామంది ప్రధానమంత్రులతో పనిచేశానని.. కానీ.. ప్రధాని మోదీ లాంటి వ్యక్తిని చూడలేదని చంద్రబాబు పేర్కొన్నారు. వన్ నేషన్, వన్ ట్యాక్స్, వన్ మార్కెట్ తెచ్చారని జీఎస్టీతో ప్రతి కుటుంబానికి ఏటా రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. అన్ని వర్గాలకు మేలుచేసేలా మోదీ సంస్కరణలు ఉన్నాయన్నారు.

## డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాల విడుదల

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల ఇన్‌స్టంట్ పరీక్షల రివాల్యు యేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీకామ్, బీఎస్సీ తదితర కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు

# నక్సలిజంపై యుద్ధం



**న్యూ ఢిల్లీ :** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా 2026, మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని ప్రతిన బూనిన సంగతి తెలిసిందే. ఆ దిశగా గత కొన్ని నెలల నుంచి కట్టుది ట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. భద్రతా దళాలు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో విజృం భిస్తున్నాయి. నక్సల్స్‌ను ఏరిపారేసు_్తన్నాయి. ఈ నేపథ్యంలోనే చాలా మంది నక్సలైట్లు ప్రాణ భయంతో లొంగిపోతున్నారు.మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న కీలక నేతలు సైతం లొంగి పోతున్నారు. గత రెండు రోజుల్లో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలకు చెందిన 258 మంది నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దీనిపై కేంద్ర మంత్రి అమిత్ షా తన ఎక్స్ ఖాతాలో గురు వారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో .. 'నక్సలిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఇది కీలకమైన రోజు. ఈ రోజు ఛత్తీష్‌గఢ్‌కు చెందిన 170 మంది నక్సలైట్లు లొంగిపోయారు.నిన్న 27 మంది లొంగిపోయారు. నిన్న మహారాష్ట్రకు చెందిన 61 మంది నక్సలైట్లు లొంగిపోయారు. కేవలం రెండు రోజుల్లోనే 258 మంది నక్సలైట్లు హింసను వదిలిపెట్టేశారు. నేను వారి నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేస్తున్న నిరంతర కృషి కారణంగా నక్సలిజం అంతం అవ్వబోతోంది అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.మా లక్ష్యం చాలా స్పష్టంగా ఉంది. ఎవరైనా లొంగిపోవాలని అనుకుంటే వారిని స్వాగతిస్తాము. లేదు గన్నులే పట్టుకుంటాము అంటే మా దళాల దమ్మును ఎదుర్కోండి. నేను మరో సారి విన్నవిస్తున్నా.. ఇప్పటికైనా నక్సలిజాన్ని వదిలేసేయండి. 2026, మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజం నిర్మూలనకు కట్టుబడి ఉన్నాము' అని అన్నారు.

## తెలంగాణ కేబినెట్ భేటీ పలు కీలక అంశాలకి ఆమోదం



**హైదరాబాద్, అక్టోబరు 16:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఅధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో (గురువారం) మంత్రి మండలి సమావేశం ఏర్పాటు అయింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపైచర్చించినట్లు సమాచారం. మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.బీసీ రిజర్వేషన్లపై చర్చ.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.కొత్త వ్యవసాయ కళాశాలలుఅలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్ వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలుడిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు మంత్రి మండలి నిర్ణయించింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.


# ప్రధాని మోదీని కర్మయోగిగా చూస్తాం



**కర్నూలు, అక్టోబరు16:** దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఓ నిజమైన కర్మయోగిగా చూస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. ధర్మాన్ని పాటిస్తూ కర్మను పాటించే నాయకుడు మోదీ అని ప్రశంసించారు. గురువారం) కర్నూలు జిల్లాలోని నన్నూరులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్' బహిరంగసభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. మోదీ దేశాన్ని మాత్రమే కాదు.. రెండు తరాలను నడుపుతున్నారని కొనియాడారు. దేశం తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్ తీసుకువచ్చారని కీర్తించారు. కూటమి 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తట్టుకుని మనం నిలబడాలని పవన్ కల్యాణ్ సూచించారు.దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధాని మోదీ ఓ నిజమైన కర్మయోగి అని మోదీ కేవలం ప్రభుత్వాన్ని మాత్రమే కాదని.. రెండు, మూడు తరాల ప్రజలకు దిశా నిర్దేశం చేస్తున్నారని కొనియాడారు. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెడుతున్నారని ప్రశంసించారు. గూగుల్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టులు దేశానికి ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కి వచ్చాయని ఉద్ఘాటించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాతో సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గటంతో ప్రజలు ఆదా చేసుకోగలుగుతారని వివరించారు. కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్ల పాటు అధికారంలో ఉండాలని ఆకాంక్షించారు. పెట్టుబడులు పరిశ్రమల నమ్మకాన్ని అంతా కలిసే ఉండి స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# బోగస్ ఓట్లపై పిటీషన్

## హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు




జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై మాజీ మంత్రి కేటీఆర్ జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. పిటిషన్లపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఎలక్టోరల్స్‌ను ఈసీ రివిజన్ చేస్తోందని.. ఈ సమయంలో ఎలాంటి డైరెక్షన్ అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది హైకోర్టు. ఓటో చోరీపై హైకోర్టులో బీఆర్ఎస్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. (గురువారం) విచారణ జరిగింది.బీఆర్ఎస్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌తో సంబంధంలేని వారు ఓటరు జాబితాలో చేరారని తెలిపారు. బోగస్ ఓట్లపై ఎన్నికల సంఘానికి ఆధారాలు సమర్పించామని వాదనలు వినిపించారు. ఈసీ తరపు లాయర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రిప్రజెంటేషన్‌లపై ఎన్నికల అధికారిని ఆదేశించామని.. నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్ట్ ధర్మాసనం బోగస్ ఓట్లపై ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ విచారణను ముగించింది..

## ఎన్ సీసీ కార్యాలయం ప్రారంభం



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:అత్యాధునిక సౌకర్యాలతో, విశాలంగా ఏర్పాటు చేసిన నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్ సీసీ) కార్యాలయాన్ని గురువారం గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నో అంశాలలో అత్యుత్తమంగా రాణిస్తూ, జాతీయ, అంతర్జాతీయ క్యాంపులలో పాల్గొని ఇటు గీతంకు, అటు సంగారెడ్డి ఎన్ సీసీ బెటాలియన్ కు విద్యార్థులు మంచి పేరు తెస్తున్నారని, ఇకమీదట ఇనుమడించిన ఉత్సాహంతో మరింతగా వన్నె తేవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణరావు, కేర్ టేకింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

**- నోటు పుస్తకాల పంపిణీ చేసిన మా ఈఎన్టీ ఆసుపత్రి**






సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్: మా రీసెర్చ్ ఫౌండేషన్, ఎంఏఏ ఈఎన్టీ హాస్పిటల్స్, రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్య పరీక్షా శిబిరం గురువారం నిర్వహించారు.
ఈ శిబిరంలో విద్యార్థులకు ఉచితంగా కంటి, చెవి, ముక్కు, గొంతు, వినికిడి పరీక్షలు నిర్వహించారు. చిన్నారుల్లో ప్రారంభ దశలోనే చెవి, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధులు, వినికిడి సమస్యలు, మాట తడబాటు వంటి సమస్యలను గుర్తించి తగిన వైద్య సహాయం అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మా ఈఎన్టీ హాస్పిటల్స్‌కి చెందిన వైద్య నిపుణులు, ఆడియాలజిస్టులు విద్యార్థులకు సమగ్రంగా పరీక్షలు నిర్వహించడమే కాకుండా, చెవి పరిశుభ్రత, వినికిడి నష్టం నివారణ ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మా ఈఎన్టీ హాస్పిటల్, మా రీసెర్చ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సునీత జి కుమార్ విద్యార్థులకు వెయ్యి నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యా ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, ఆమె మాట్లాడుతూ, "వినికిడి సమస్యలు ఉన్న పిల్లలకు ప్రారంభ దశలోనే చికిత్స అందించడం అత్యంత అవసరం. నిరోధం అవగాహనతోనే ప్రారంభమవు తుంది," అని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ శిబిరం విజయవంతంగా ముగిసింది.

## పుల్కల్ మండల కేంద్రంలో భూ లక్ష్మమ్మ లింగాఅభిషేకం





పుల్కల్,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలో భూ లక్ష్మమ్మ లింగాఅభిషేక, గురు కార్యక్రమాన్ని హాజరైన పిఠాధిపతులు మండల కేంద్రంలో గల చేసే ఆదిలక్ష్మి ఆశ్రమం వద్ద భూ లక్ష్మమ్మ ఏర్పాటుచేసిన శివలింగాభిషేకం మరియు గురు పాదా పూజ కార్యక్రమానికి వివిధ ఆశ్రమాల పీఠాధిపతులు వచ్చేశారు శ్రీశ్రీశ్రీ డాక్టర్ సిద్దేశ్వర మహారాజ్ బర్దిపూర్ గారు ముఖ్యఅతిథి గా వచ్చారు దేవగిరి సంగ్రామ్ మహారాజ్ ముంగి గారు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చేసి అందరూ మహర్షి లకు సన్మానాలు నిర్వహించారు మండల ప్రజలు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలకు ఉండాలని ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని ఆ భగవంతున్ని కోరుతున్నానని సిద్దేశ్వర మహారాజ్ తెలిపారు ఈ కార్యక్రమానికి జోగిపేటకు చెందిన వెల్డింగ్ మానేయ అన్నదాన కార్యక్రమం చిరంజీవి కృష్ణారెడ్డి సహాయ సహకారాలు అందించారు ఈ కార్యక్రమంలో దేవగిరి మహారాజ్ ముంగి, 1)శ్రీశ్రీశ్రీ డాక్టర్ సిద్దేశ్వర్ మహారాజ్, బర్దిపూర్ 2) సంగ్రామ్ మహారాజ్, కొండాపూర్ 3) దేవిదాస్ మహారాజ్, ఇరాగ్పల్లి4) రాజు మహారాజ్, సల్గర్ బసంత్ పూర్ 5) పార్వతీ మాత, కుంచారా 6) చందర్ మహారాజ్ ,మద్దికుంట 7) రవి మహారాజ్, సలహాబాద్8) దేవ స్వామి, సిరిపురం 9) సర్వేశ్వర అంబికా శివయోగి దుద్యాల 10) మనం మహారాజ్, కోట్లవివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుధ్యం

**-: గ్రామాల్లో ఏరులై పారుతున్న మురుగునీరు**
**:-పట్టించుకోని సంబంధిత అధికారులు**











( వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి పుల్కల్ )
ఉమ్మడి మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎక్కడ వేసిన చెత్త చదరాలు అక్కడే ఉండడంతో వాటి ద్వారా దుర్వాసన రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇక గ్రామాల్లోని మురికి కాలువలు నిండి అట్టి మురికి నీరు అంతా రోడ్లపైకి రావడంతో అట్టి మురిగిపై దోమలు స్వైర విహారం చేయడంతో అట్టి దోమల కాటు వల్ల ప్రజలకు డెంగ్యూ మలేరియా వంటి రోగాల బారిన పడి ప్రజలు తీవ్ర అష్ట కష్టాలు పడుతున్నారు ఒక్కసారిగా పారిశుద్ధ్యం పడక వేయడంతో గ్రామీణ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇది ఏ ఒకటో రెండో గ్రామాల్లో అనుకుంటే మీరు పొరపాటు పడ్డట్లే.. ఈ పరిస్థితి పుల్కల్ ఉమ్మడి మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో ఈ పారిశుద్ధ్యం సమస్య తీవ్రంగా నెలకొంది అనునిత్యం ఏదో ఒక గ్రామంలో ప్రతిరోజు ప్రజలు వివిధ. రకాల రోగాల బా రిన పడుతున్నారు దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు ఇది ఇలా ఉంటే దీనికి పదింతలు గిరిజన తండాలలో మరి పారిశుద్ధ్యం అధ్వానంగా మారిపోవ డంతో అక్కడ నివసిస్తున్న గిరి పుత్రులు నరకయాతన అనుభవిస్తున్నారు ఇంత జరుగుతున్నప్పటికీ అధికారుల్లో మాత్రం ఏ మాత్రం చరణం లేకపోవడం ఎంతవరకు సమంజసం అని పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గతంలో సర్పంచులు అందుబాటులో ఉండేవారు గ్రామంలో ఏ సమస్య జరిగిన వెంటనే స్పందించి మురికి కాలువలు విధి దీపాలు రోడ్ల వంటి సౌకర్యాలను కల్పించేవారు సర్పంచ్ల పదవీకాలం ముగిసి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను ఎందుకు నిర్వహించడం లేదని పలు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు ఈ పారిశుద్ధ్యం లోపం వల్లే పరిసర ప్రాంతాల గ్రామాలలోని ప్రజల కు పలు రకాల రోగాలు ప్రబలి .కొన్ని గ్రామాల్లో కొందరు వ్యక్తులు కూడా చనిపోయిన సంఘటనలు ఉన్నాయి పారిశుద్ధ్యం నిర్వహణ కోసం ప్రతి గ్రామానికి ఎంతో కొంత నిధులను కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చేవి గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో ఆ నిధులు మూలకు ములుగుతున్నాయి ఇట్టి పారిశుద్ధ్యం పట్ల గ్రామ కార్యదర్శులకు పలుమార్లు విన్నవించిన తమ వద్ద డబ్బులు లేవు తాము ఏమి చేయలేము అంటూ రెండు చేతులు పైకి లేపుతున్నారు మీరు ఎవరికైనా చెప్పుకోండి పనులు చేయడానికి మా దగ్గర డబ్బులు లేవు ఇప్పటికే చాలా అప్పులు చేసి కొంతమేరకు గ్రామాలలో పనులు చేశాం కానీ అట్టి బిల్లులు నేటికి రాకపోవడంతో తామే అప్పుల పాలయ్యామని ఆయా గ్రామాల కార్యదర్శిలు అంటున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామాలలో నెలకొన్న పారిశుద్ధ్యం పనులను వేగవంతం చేసి సామాన్యుల ప్రాణాలను కాపాడాలని పలు గ్రామస్తులు కోరుతున్నారు పరిస్థితి ఇలాగే ఉంటే ప్రతి గ్రామంలో రోజుకు ఎవరో ఒకరు చనిపోవడం ఖాయమని పలు గ్రామస్తులు అంటున్నారు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పు తీరుతామని ఆయా గ్రామాల మహిళలు పురుషులు యువజన సంఘాల నాయకులు అంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే జరిపించి గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించే విధంగా చూడాలని పలు గ్రామస్తులు అంటున్నారు ముఖ్యంగా గిరిజన తండాలో నివసిస్తున్న గిరి పుత్రులకు త్రాగడానికి నీరు లేక మురికి కాలువలు సరిగా లేకపోవడంతో అట్టి మురికి కాలువల ద్వారా వస్తున్న దుర్వాసనను బలించలేక కొందరు తమ గ్రామాలను వదిలి వేరే గ్రామాల కు వలస వెళ్తున్నారు గిరి పుత్రుడు త్రాగడానికి నీటి కోసంబోరు బావుల వద్దకు వెళ్లి నీటిని తీసుకోవలసిన దౌర్భాగ్యందాపురించిందన్నారు గిరి పుత్రులు అంటున్నారు ఈ పారిశుద్ధ్యం పనులు దళితుల గిరిజనుల కాలనీలలో ఎక్కువగా ఉందని పలు గ్రామాల గిరిజనులు దళితులు అంటున్నారు తమపై ఎందుకు ఇంత కక్ష సాధింపులకు గురి చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు తాము కూడా మనుషులమే కదా వారికి ఒక న్యాయం తమకు ఒక న్యాయమా అంటూ వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉమ్మడి మండలంలో నెలకొన్న పారిశుధ్య పనులను వెంటనే మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు కావలసిన కనీస మౌలిక వసతులు కల్పించి ప్రతి ఒక్క గ్రామ ప్రజలను ఆదుకోవాలని పలువురు గ్రామాల ప్రజలు కోరుతున్నారు లేనియెడల అన్ని గ్రామాల ప్రజలు ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయా గ్రామస్తులు అన్నారు

## బి.ఆర్ గవాయిపై జరిగిన దాడి రాజ్యాంగం పైన ప్రజాస్వామ్యం పైన జరిగిన దాడి

**- కలివేముల సుమిత్ర సంగారెడ్డి కోర్ట్ అడ్వకేట్**



సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్: అత్యున్నత న్యాయస్థానంలో అత్యున్నత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉండడం జీర్ణించుకోలేక ..మనువాది రూపంలో ఉన్న రాకేష్ కిషోర్ దాడి చేయడం అనేది యావత్ అంబేద్కర్ వాదులు అందరం, మానవతా వాదులం అందరం సమసమాజాన్ని కోరు కునే వారందరం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము. దళితులు విద్యకు, ఉద్యోగాలకు, సమాజానికి దూరంగా ఉండాలి అని కోరుకునే మనువాదులు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడంలో దళితులు చదువుకుంటే అత్యున్నత హోదాలో ఉంటే ఓరవలేక తట్టుకోలేక ఈ చర్యలకు పాల్ప డుతున్నారని ,ఇది నిజంగా సంఘ వ్యతిరేక చర్యగా భావిస్తూ... రాకేష్ కిషోర్ ను వెంటనే అని ఒక అడ్వకేట్ గా ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. లేదంటే మా యొక్క కార్యాచరణ రూపొందించుకోవాల్సి వస్తుంది తస్మాన్ జాగ్రత్త కలివేముల సుమిత్ర సంగారెడ్డి కోర్ట్ అడ్వకేట్,

## శంకర్ పల్లి మున్సిపల్ లోని క్రిస్టల్ టౌన్షిప్ కాలనీ సమస్యలను పరిష్కరించండి

**- మున్సిపల్ కమిషనర్ యోగేష్, ట్రాన్స్కో ఏ ఈ ప్రదీప్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందించిన కాలనీవాసులు**





శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్
శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని క్రిస్టల్ టౌన్షిప్ కాలనీలో పలు సమస్యల గురించి కాలనీవాసులు సింగాపురం మాజీ సర్పంచ్ ఎం. విటల్, బిజెపి నాయకులు కులం ప్రతాప్ రెడ్డి, మర్పల్లి అశోక్ తదితరులు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యోగేష్ ను కలిసి వినతి పత్రం అందించారు. అలాగే ప్రదీప్ ను కూడా కలిసి విద్యుత్ సమస్యలు తీర్చాలని వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మురుగునీటి సమస్య ఉన్నందున పాత డ్రైనేజ్ పైప్ లైన్ తొలగించి వాటి స్థానంలో కొత్తగా పెద్ద సైజులో సిమెంట్ పైప్ లైన్ వేయాలని కోరారు. కాలనీలో రోడ్లు గుంతలమయంగా మారాయని వాటి వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్తగా సిసి రోడ్లు వేసి సమస్యను తీర్చాలని కోరారు. కాలనీలో వీధి దీపాలు కూడా సరిగా వెలగడం లేదని, వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని చెప్పారు. రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగిందని వాటిని తొలగించాలని కోరారు. అలాగే కాలనీ కాలనీలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయని వాటి బెడద ఎక్కువగా ఉన్నందున సమస్యను పరిష్కరించాలని చెప్పారు. కాగా కమిషనర్ తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి కాలనీలో సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జరిగిందని చెప్పారు. అనంతరం వీరు కాలనీలో లో వోల్టేజ్ సమస్యపై విద్యుత్ శాఖ ఏఈ ప్రదీప్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందించారు. కాలనీలో లో ఓల్టేజీ సమస్య రోజురోజుకి పెరుగుతున్నందున నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరామని తెలిపారు. వంగిపోయిన స్తంభాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. కాగా కాలనీలో కొత్త ట్రాన్స్ఫార్మర్ వేయడానికి స్థలం చూపిస్తే వెంటనే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తామని ఏఈ చెప్పడం జరిగిందని తెలిపారు. వంగిన స్తంభాలను తొలగించి వాటిని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వరకుమార్, ప్రశాంత్ కుమార్, శ్రీశైలం గౌడ్, లీల ప్రసాద్, రామచంద్రయ్య, విఠల్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ కుఅడ్డుకట్ట వేసేది ఎవరు...?

- అక్రమ మైనింగ్ ను వలన రైతులకు తీవ్ర నష్టం
- అక్రమ మైనింగ్ అరికట్టాలని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లిన అమ్ముల నవీన్
- వచ్చారు పోయారు మైనింగ్ అధికారుల తీరు





(వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి న్యూస్ పుల్కల్ ప్రతినిధి:)- సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం లోని ముది మాణిక్యం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ మైనింగ్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. అక్కడ ఉన్న కొంద రు ప్రజాప్రతినిధులు కాంట్రాక్టులకు కొమ్ముకాస్తూ వారి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని సన్నకారు రైతుల భూములను గుళ్ళ చేస్తున్నారు. దీంతో రైతులు తమ విలువైన భూములను కాంట్రాక్టులకు ఇచ్చి తీవ్రంగా నష్టపోతున్నామని గ్రామ రైతులు కొందరు పుల్కల్ మండల భాజపా అధ్యక్షులు నవీన్ దగ్గరకు వచ్చి వారి ఆవేదనలను వెలిబుచ్చుకున్నారు. దీంతో నవీన్ స్పందించి రైతులకు న్యాయం జరిగే విధంగా అక్రమ మైనింగ్ వ్యాపారంపై జిల్లా సంబంధిత అధికారుల దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినప్పటికీ వారు స్పందించ కపోవడంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముది మాణిక్యం ప్రజల బాగోగులు విన్నవించుకున్నారు. అప్పుడు ఆయన స్పందించి తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని నవీన్ కు చెప్పిన వెంటనే సంగారెడ్డి మైనింగ్ అధికారులకు ఆదేశించారు. దీనిని స్పందించిన మైనింగ్ అధికారులు గురువారం నాడు ముదిమాణిక్యం గ్రామానికి వచ్చిన జిల్లా అధికారి సైదులు రాయల్టీ ఇన్స్పెక్టర్ తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వెళ్లిపోయారు. ఏమైనా ఉంటే జిల్లా అధికారి ఏడి గారిని సంప్రదించి మాట్లాడాలి అని వారు కరాకండిగా చెప్పి విను తిరిగి వెళ్లిపోయారు. అనంతరం స్థానిక విలేకరులతో పుల్కల్ మండల బాజాప అధ్యక్షులు అమ్ముల నవీన్ మాట్లాడుతూ మైనింగ్ అధికారులు స్పందించి వచ్చినందుకు చాలా సంతోషం అయినా ఏదో తుతూ మంత్రంగా వచ్చి రైతు యొక్క చేనును కూడా చూడకుండా వెనుదిరిగి వెళ్లిపోవడంతో అధికారులు ఎందుకు వచ్చారు ఎందుకు వెళ్లిపోయారు అనేది ప్రశ్న అంతకంగా మిగిలిపోయింది అని వారు అన్నారు. ఇకముందు ఇట్టి విషయాన్ని రైతులను ఏకం చేసి మైనింగ్ జిల్లా కార్యాలయం ముందు కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు ఇప్పటికైనా మైనింగ్ జిల్లా అధికారులు స్పందించి క్రమ మైనింగ్ వ్యాపారాన్ని అడ్డుకట్ట వేసి రైతులకు తగిన న్యాయం చేకూర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్





కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ ఆఫీసర్స్ కాలనీలో 250 మీటర్ల రహదారి పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం రహదారి పనులు వేగంగా పూర్తి చేసేలా సూచనలు జారీ చేశారు. ప్రజల అభ్యర్థన మేరకు ఈ రోడ్ పనులు ప్రారంభమయ్యాయని, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. డివిజన్ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏఐపై అతిగా ఆధారపడొద్దు

- గాంధీజీ స్వావలంబనను ఉటంకిస్తూ హైదరాబాద్ వర్సిటీ డీన్ ప్రొఫెసర్ నరేష్ కుమార్ శర్మ





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:
కృత్రిమ మేధస్సు (ఏఐ) నిజంగా తెలివైనది కాదని, అది మానవ నిర్మిత గణాంక నమూనాల ద్వారా మాత్రమే పనిచేస్తుందని హైదరాబాదు విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ మాజీ డీన్ ప్రొఫెసర్ నరేష్ కుమార్ శర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో '150 ఏళ్ల గాంధీ: కృత్రిమ మేధస్సు యుగంలో మహాత్మాగాంధీ జీవితం, వారసత్వాన్ని తిరిగి సంద ర్శించడం' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యా సం చేశారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల నేపథ్యంలో గాంధీ తత్వశాస్త్రంపై తన ఆలోచనలను పంచుకున్నారు.'ఏ, ఐలో ఎంత కృత్రిమం, ఎంత మేధస్సు?' అనే ఆలోచనాత్మక ప్రశ్నను లేవనెత్తుతూ ప్రొఫెసర్ శర్మ తన ప్రసంగాన్ని ప్రారంబి ంచారు. అహింస, నైతిక బాధ్యత, సాధనాల పవిత్రత, ఆర్థిక చర్యల దీర్ఘకాలిక దృక్పథం వంటి గాంధీ సూత్రాలను ఆయన వివరించారు. గాంధీ రచనల నుంచి తీసుకుంటూ, సాంకేతిక కేంద్రీకరణ పట్ల గాంధీకి ఉన్న సందేహాన్ని, వికేంద్రీకృత, సమాజ ఆధారిత అభివృద్ధి కోసం ఆయన వాదనను ప్రొఫెసర్ శర్మ నొక్కి చెప్పారు. గాంధీ 1929లో నిర్వహించిన చరఖా డిజైన్ పోటీని స్వావలంబన, గ్రామీణ సాధికారతతో ముడిపడి ఉన్న ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. కేంద్రీకృత శక్తి, యంత్రాలపై అతిగా ఆధారపడటం నైతిక విలువలను, వ్యక్తిగత స్వయం ప్రతిపత్తిని క్షీణింపజేస్తుందని గాంధీ చేసిన హెచ్చరికను ఆయన మరింత ప్రతిబింబించారు. ఈ ఆలోచనలను ఆధునిక యుగానికి అనుసంధానిస్తూ, ప్రొఫెసర్ శర్మ కృత్రిమ మేధస్సు యొక్క నైతిక, తాత్విక చిక్కులను ప్రశ్నించారు. సదస్యుల ప్రశ్నలకు ఆయన బదులిస్తూ, కొన్ని సోషల్ మీడియా వర్గాలలో గాంధీని విభజనకు బాధ్యత వహించాడని తప్పుగా చిత్రీకరిస్తున్నారని, చారిత్రక వాస్తవాలు ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉన్నాయన్నారు. సాంకేతిక ఆధారిత సమాజాలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో గాంధీ ఆలోచన యొక్క నిరంతర ఔచిత్యంపై ఆకర్షణీయమైన చర్చతో ఈ ఆతిథ్య ఉపన్యాసం ముగిసింది.

# గీతంలో ప్రమాణ సెక్రటేరియట్ ప్రారంభం



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో ప్రమాణ సచివాలయాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు.



గీతంలో ప్రతియేటా సాంకేతిక-సాహిత్య-నిర్వహణల మేలుకల యికగా నిర్వహించే మూడు రోజుల పండుగకు సన్నాహకంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక శిక్షణ, ఉపన్యాసాలు, పోటీలతో పాటు ర్యాంప్ వాక్, సింఫోనీ, కన్సర్ట్, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కార్నివాల్, పలు యాజమాన్య మెళకువలను నేర్పే పోటీల సమాహారంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. గీతం, హైదరాబాద్ లో ఉన్న ఏడు స్కూళ్ల (టెక్నాలజీ, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, హ్యుమానిటీస్, పబ్లిక్ పాలసీ) విద్యార్థులందరూ పెద్దయెత్తున పాల్గొనేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ సూచించారు.

# నాగారం ప్రజలకు అంగీకార్ 2025" కేంద్ర పథకాలపై అవగాహన కార్యక్రమం

- కమిషనర్ భాస్కర్ రెడ్డి





కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్,/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో, కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే "అంగీకార్ 2025" కార్యక్రమం గురువారం ఉదయం 10:30 గంటలకు సుర్వి బాబయ్య గౌడ్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు ప్రధానమంత్రి స్వనిధి, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ప్రధానమంత్రి అవాస్ యోజన 2.0 వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. లబ్ధిదారుల ఎంపిక విధానం, దరఖాస్తు ప్రక్రియ, ప్రతీ పథకం ప్రయోజనాలు గురించి స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఈ పథకాల మేళవింపు ఎలా కలుగుతుందన్న అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ %-% "ప్రజలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ పథకాలు అందరికీ అందుబాటులో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది" అని తెలిపారు. కార్యక్రమం ముగింపులో ప్రజల ప్రశ్నలకు అధికారులు ప్రత్యక్షంగా సమాధానాలు ఇచ్చారు. ప్రజలు కార్యక్రమాన్ని సానుకూలంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ మేనేజర్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ బి. నాగేశ్వర రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయి రాజ్, ఎంవిరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్, అన్ని వార్డుల వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, స్ట్రీట్ వెండర్లు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# సంభవామి యుగేయుగే

తనని చుట్టుకుని నిద్రపోతున్న మల్లి చేతిని తప్పించి, లేచి కూర్చున్నాడు సింహాచలం. "అప్పుడే ఎల్లాలా?" దిగులుగా అంటూ భర్తని మళ్లీ కౌగిలించుకుంది మల్లి. బలవంతంగా మల్లి కౌగిలి నుండి తప్పించుకుని లేచాడు. ఎదురు బద్దలతో అల్లిన తలుపు.. ఆ గదికి అడ్డుగా ఉంటుంది. దాన్ని తోసుకుని బైటికి వచ్చాడు సింహాచలం. ఎప్పటిలా తన పనులు పూర్తి చేసుకున్నాడు. ఉట్టి మీదున్న చట్టిలో గెంజన్నం టిపిన్ కేరియర్‌లో పెట్టుకున్నాడు. నంజుకి డబ్బాలో ఉన్న కాల్చిన ఎండుచేప ముక్కని చిన్న ప్లాస్టిక్ డబ్బాలో పెట్టుకున్నాడు. అలికిడి విని తల్లి ఎంకటమ్మ వసారాలో తమ పడకకి అడ్డుగా ఉన్న తడిక తోసుకుని బైటికి వచ్చి చెప్పింది. "మీ నానకి మందులట్టుకురా.. రేత్రే అయిపోనాయి" "అత్తా! ఇప్పుడా మందులేత్తే లేచి కూకుంటాడా మాయ్య? ఇంకెన్నాల్లు సాకిరి సేత్తావు?" జాలిగా అత్తని చూస్తూ అంది మల్లి. "పెనిమిటి తోటేనే ఆడదాని బతుకు" శూన్యంలోకి చూస్తూ గొణుక్కుంది ఎంకటమ్మ. "అట్టుకొత్తాలే!" చెప్పులేసుకుంటూ చెప్పాడు సింహాచలం. "మల్లీ! నువ్వెదుర్రావే" కోడలికి చెప్పింది ఎంకటమ్మ. మల్లి ఎదురొచ్చింది. తల్లి చూడకుండా మల్లి నడుంగిల్లి.. "వత్తానూ!" అన్నాడు. మల్లి చందమామలా నవ్వింది. గబగబా గోదారొడ్డున ఉన్న ఇసుక రేంపు దగ్గిరికి సైకిలేసుకుని బయలుదేరేడు సింహాచలం. వెన్నెల్లో ఇసుకదిబ్బలు వెండిమబ్బుల్లా మెరుస్తున్నాయి. అప్పటికి టైం తెల్లవారుజామున నాలుగైంది. అందరూ పడవ మీదున్నారు. మల్లయ్య వొడ్డున కట్టిన తాళ్లు విప్పుతున్నాడు. పరుగెత్తుకెళ్లి పడవ ఎక్కేడు సింహాచలం. "ఏటల్లుడూ! కొత్తపెళ్లాం పక్కలోంచి రాబుద్దేయనేదేటి?" అని ఏలాకోళం ఆడే ఈరాసామి మావ లేడిప్పుడు. గోదారమ్మతల్లి పున్నెమా అని ఏడాదిక్రితం పెద్దల్లో కల్సిపోయేడు. "ఏటీ.. ఒక్కొక్కొల్లనీ బొట్టెట్టి పిలవాలేంట్రా..?" భూషణం కొబ్బరికాయ కొట్టి గోదారమ్మకి దణ్ణం పెట్టుకున్నాడు.
డ్రైవర్ ఇంజన్ ఆన్ చెయ్యగానే పడవ చప్పుడుచేస్తూ గోదారమ్మ గుండెను చీల్చుకుంటూ ముందుకు కదిలింది. "సల్లంగా సూడుతల్లీ!" అని అందరూ గోదారమ్మకి చేతులెత్తి మొక్కేరు. ఎంత వద్దనుకున్నా మల్లి గుర్తొస్తోంది సింహాచలానికి. దాని వెచ్చని పడకసుఖం గుర్తొస్తోంది. వెంటనే మంచంలో ఉన్న తండ్రి గుర్తొచ్చేడు. ఆశ నిండిన కళ్లతో చూసే తల్లి నుదుటిమీద ఎర్రెర్రని బొట్టు గుర్తొస్తోంది. మనసు బరువైంది. తన చిన్నతనం నుంచీ తండ్రి గోదాట్లో ఇసక తీత పనికి ఎళ్లేవోడు. అప్పుడు భూషణానికి ఒక్క పడవే ఉండేది. పెద్దక్క పెళ్లికి తండ్రి అప్పు చేసేడు. రోజు కూలీ డబ్బులు వొడ్డీలు కట్టడానికే ఎగిరిపోయేవి. అమ్మానాన ఓ పూట గెంజితాగి పడుకోటం తను చాలాసార్లు చూసేవోడు. తను ఎనిమిదో క్లాసులోకి వచ్చేడు. బేగా బాకీలు తీర్చడానికి నాన రెండుట్రిప్పులు ఇసక తీతపని చేసేవోడు. ఇంటికొచ్చేక ప్రతిరోజూ వొళ్లునొప్పులనేవోడు. కాలం ఎటకారం చేస్తూ ముందుకెళ్లిపోతున్నాది. చిన్నక్కకి పెళ్లి కుదిరింది. మళ్లీ అప్పుకోసం ఎతుకులాట. ఆరోజు తనకింకా గుర్తుంది. రేంపుకాడికి నానకోసం బువ్వట్టుకెళ్లిన చిన్నక్క చీకటడినా ఇంటికి రాలేదు. నాన ఇంటికొచ్చేడు. చిన్నక్క స్నేయితుల ఇళ్లన్నీ ఎతికొచ్చింది అమ్మ. నాన, తనూ తెల్సినవాళ్ల ఇళ్లకెళ్లి అడిగేరు. ఇసక రేంపులకాడ ఎతికి ఎతికి, అరిసి అరిసి అల్సిపోయేరు. భయంతో పోలీసు స్టేషనుకెళ్లి చెప్పొచ్చేరు. చిన్నక్క కోసం తిండీనిద్రా మానేసి ఎతుకుతానే ఉన్నారు. మూడోరోజు పోలీసులు కబురెట్టేరు. ఇంటిల్లిపాదీ పరిగెత్తుకెళ్లేరు. గోదారి మద్దెలో రెల్లుగడ్డి దుబ్బుల్ని తట్టుకుని ఆగిన చిన్నక్క సెవం ఉబ్బిపోయి కనబడింది. గుండెలు పగిలేలా ఏడ్చినా గోదారమ్మ నిజం చెప్పలేదు. అక్క ఎందుకు చచ్చిపోయిందో తనకెవరూ చెప్పలేదు. గోదారొడ్డునే ఉన్న శ్మశానంలో కప్పెట్టొచ్చేరు. "గోదారమ్మ నా బిడ్డని మింగేసిందిరో దేవుడా!".. చిన్నక్క గుర్తొచ్చినప్పుడల్లా తన గర్భసంచిని తడుముకుంటూ అమ్మ పెట్టే శోకం.. గాలితోపాటు తేలుతూ గోదారమ్మ అలల్నిజాలిగా తాకి, మానేసి ఎతుకుతానే ఉన్నారు. మూడోరోజు పోలీసులు కబురెట్టేరు. ఇంటిల్లిపాదీ పరిగెత్తుకెళ్లేరు. గోదారి మద్దెలో రెల్లుగడ్డి దుబ్బుల్ని తట్టుకుని ఆగిన చిన్నక్క సెవం ఉబ్బిపోయి కనబడింది. గుండెలు పగిలేలా ఏడ్చినా గోదారమ్మ నిజం చెప్పలేదు. అక్క ఎందుకు చచ్చిపోయిందో తనకెవరూ చెప్పలేదు. గోదారొడ్డునే ఉన్న శ్మశానంలో కప్పెట్టొచ్చేరు.' 'గోదారమ్మ నా బిడ్డని మింగేసిందిరో దేవుడా!".. చిన్నక్క గుర్తొచ్చినప్పుడల్లా తన గర్భసంచిని తడుముకుంటూ అమ్మ పెట్టే శోకం.. గాలితోపాటు తేలుతూ గోదారమ్మ అలల్ని జాలిగా తాకి, జవాబుకోసం ఎతుకుతూనే ఉండేది. ఆ కన్నీళ్లు గోదారి వరదలా పొంగుతూనే 'సిన్నదింకా ఇంటికి రానేదయ్యా!' గుర్తొచ్చినప్పుడల్లా నాన్నని నిలబెట్టి అడుగుతూనే ఉండేది అమ్మ. పేదోళ్ల కన్నీళ్లు పెదాల్ని కూడా తడపవేమో? నాన అప్పుడప్పుడూ పోలీసుస్టేషనుకి ఎళ్లొచ్చే వోడు. ఆ రోజంతా అన్నం తినకుండా అమ్మతోపాటు ఏడుస్తూ ఉండేవోడు. చిన్నక్క.. మర్సిపోలేని జ్ఞాపకం అయిపోయింది. రానురాను ఇంట్లో పరిస్థితులు మారిపోయాయి. తన బాల్యం ఎటో ఎగిరిపోయింది. తన చదువు ఆగిపోయింది. రెండు పొద్దులా కడుపునిండా తినే బువ్వ పోయింది. స్నేహితులతో కల్సి గోదాట్లో సరదాగా పోటీలుపడే ఈతపోయింది. ఇంట్లో సంతోషం పోయింది. అసలు ఇంట్లో ఉండాలంటేనే భయంగా ఉండేది. నాన ఫుల్లుగా తాగొచ్చేవోడు. అమ్మతోపాటు కూకుని ఏడ్సేవోడు. చిన్నక్క చావుకి కారణమైనోడు దొరకలేదని అప్పుడప్పుడూ తల బాదుకునేవోడు. అంటే సిన్నక్కని ఎవరో సంపేసి గోదాట్లో పారేసేరని తనకి పదారేళ్లు వచ్చేదాకా తెలవలేదు. తర్వాత తనూ ఆళ్లతోపాటు ఏడ్చేవోడు. నాన ఆరోగ్యం పాడయింది. ఇసుక తియ్యలేక పోతున్నాడని, భూషణం పనికి రావద్దన్నాడని ఓరోజు ఇంటికొచ్చి ఏడ్చేడు. మూడు కడుపుల ఆకలి తీర్చడంకోసం నాలుగిళ్లలో పనికెళ్లేది అమ్మ. పదో తరగతి పరీచ్చలు రాయకుండానే బడి మానేసేడు తను. బజార్లో ఉన్న బట్టల కొట్లో పనికి ఎళ్లేవోడు. ఆర్నెల్ల తర్వాత.. 'ఇంకో పడవ కొన్నాను. పనికి రా!' అంటూ నానకి కబురెట్టేడు

# పటాన్చెరు లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు

- క్రీడలకు ఆతిథ్యం అందించడంపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పై ప్రశంసల జల్లు
- ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్
- తరలివచ్చిన 33 జిల్లాల క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు
- ఆకట్టుకున్న మార్చ్ ఫాస్ట్.. సాంస్కృతిక కార్యక్రమాలు
- విద్యార్థి దశ నుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించాలి
- 150 కోట్ల జనాభాలో క్రీడాకారుల ప్రాతినిధ్యం పెరగాలి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- క్రీడల ద్వారా అద్భుత అవకాశాలు
- సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య
- రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్చెరు
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మూడు రోజులపాటు వాలీబాల్, కబడ్డీ అంశాల్లో రాష్ట్రస్థాయి క్రీడలు
- క్రీడాకారులకు అద్భుతమైన ఆతిథ్యం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్











**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**

69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ వాలీబాల్ పోటీలు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నిరంతరం క్రీడల అభివృద్ధిని కాంక్షించే పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆతిథ్యంలో 33 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడా జ్యోతిని అందించగా.. ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరతోష్ పంకజ్, పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిలు క్రీడాజ్యోతిని వెలిగించి, క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేశారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, ఆయా జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంజిరెడ్డి, ఎస్పీ పరతోష్ పంకజ్ లు మాట్లాడారు. ఈ సందర భంగా ఎంపి రఘునందన్ రావు, కలె క్టర్ ప్రావిణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎస్పీ పరతోష్ పంకజ్లు వాలీబాల్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డిలు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి క్రీడలను పటాన్చెరు వేదికగా నిర్వహించడం పట్ల స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని అభినందించారు. నిరంతరం క్రీడల అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే లభించడం పటాన్చెరు ప్రజల అదృష్టం అన్నారు. 150 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో క్రీడాకారుల ప్రాతినిధ్యం అతి స్వల్పమన్నారు. ఒలంపిక్ క్రీడల్లో భారతదేశ విజయాల సంఖ్య పెరగాలంటే విద్యార్థి దశనుండే చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలను భారతదేశంలో నిర్వహించేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని కోరారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. రాష్ట్ర జాతీయస్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల కోట ద్వారా ప్రథమ ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. సొంత నిధులు వెచ్చించి రాష్ట్రస్థాయి క్రీడలను పటాన్చెరు వేదికగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆమె అభినందించారు. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయ క్రీడలకు సైతం పటాన్చెరు వేదికగా నిలువబోతోందని సంతోషం వ్యక్తం చేశారు.

నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొం టున్న క్రీడాకారు లకు ఆర్థిక సహకారం అందించడంతోపాటు వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. నియోజ కవర్గంలోని ఐదు మండలాల పరిధిలో మినీ స్టేడియాలు నిర్మించి క్రీడాకా రులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ

# ప్రజాస్వామ్యబద్ధంగా డీసీసీ అధ్యక్ష ఎన్నిక: కొండా మురళి



**వరంగల్,అక్టోబరు16:** ప్రజాస్వామ్యబద్ధంగా వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పేర్కొన్నారు. పట్నాయక్ రిపోర్టుతోనే డీసీసీ అధ్యక్షుడిని ఏఐసీసీ గుర్తిస్తుందని చెప్పుకొచ్చారు. కొండా దంపతులకు ఓరుగల్లు ప్రజలు అండగా ఉన్నారని ఉద్ఘాటించారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, డీసీసీ అధ్యక్ష ఎన్నికల పరిశీలకులు నవజ్యోతి పట్నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా మురళి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగుతోండటంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి మంత్రి కొండా సురేఖ రాలేకపోయారని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పట్నాయక్‌కి కొండా సురేఖ ఏ పరిస్థితుల్లో ఈ సమావేశానికి రాలేక పోతున్నారనే విషయాన్ని వివరించారు. సంఘటన్ శ్రీజన్ అభియన్ ప్రత్యేక కార్యక్రమంతో రాహుల్ గాంధీ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని చెప్పుకొచ్చారు. పోరాటాల గడ్డ ఓరుగల్లు అని కొండా మురళి అభివర్ణించారు. కార్యకర్త అభిప్రాయం మేరకే డీసీసీ అధ్యక్ష ఎన్నిక: నవజ్యోతి పట్నాయ క్రజాధారణ ఉన్న నాయకునికి డీసీసీ అధ్యక్ష పదవి దక్కుంతుందని డీసీసీ అధ్యక్ష ఎన్నికల పరిశీల కులు నవజ్యోతి పట్నాయక్ స్పష్టం చేశారు. సంఘటన్ శ్రీజన్ అభియన్ ప్రత్యేక కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ శ్రీకారం చుట్టారని చెప్పుకొచ్చారు. డీసీసీ అధ్యక్ష ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతుందని తెలిపారు నవజ్యోతి పట్నాయక్. క్షేత్రస్థాయిలో విచారణ అనంతరం డీసీసీ అధ్యక్ష ఎన్నిక పూర్తి అవుతుందని వివరించారు. కార్యకర్తలే కాంగ్రెస్‌కి బలమని కొనియాడారు. కార్యకర్త అభిప్రాయం మేరకే డీసీసీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని తెలిపారు. తాను రిపోర్టు రాసి ఏఐసీసీకి అందిస్తానని.. అది తన బాధ్యత అని నొక్కిచెప్పారు. కాంగ్రెస్ నేతలు ఎవరి కైనా డీసీసీ కావాలని ఉంటే పేరు నమోదు చేసుకోవాలని నవజ్యోతి పట్నాయక్ సూచించారు

# నగరంలో రేవ్ పార్టీ భగ్నం చేసిన పోలీసులు



**రంగారెడ్డి:** మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో రేవ్ పార్టీ కలకలం రేపింది. లింగంపల్లి గ్రామంలోని ఓ ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఫాం హౌస్‌పై పోలీసులు దాడి చేసి రేవ్‌పార్టీని భగ్నం చేశారు. రేవ్‌పార్టీలో 25 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 2 లక్షల 40 వేల నగదు, 15 మొబైల్ ఫోన్లు, 11 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రేవ్ పార్టీలో పాల్గొన్న వారిని మంచాల పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే.. స్వాధీనం చేసుకున్న వాహనాలలో ఎమ్మెల్సీ వాహనం ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ స్టీకర్ ఉన్న వాహనాన్ని పోలీసులు కనపడకుండా దాచేస్తున్నారని వార్తలు పుట్టుకొస్తున్నాయి. అయితే వాహనంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్టిక్కర్లు, వాహనం లోపల కండువాలు కూడా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ స్టిక్కర్ కనిపించకుండా వైట్ పేపర్‌ను పోలీసులు అతికించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీలో పాల్గొన్న వారిని పోలీసులు తప్పించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌లో తరచూ రేవ్ పార్టీ ఉదంతాలు వెలుగులోకి వస్తోన్నాయి. తాజాగా మహేశ్వరం పరిధి గట్టుపల్లి శివారులోని కోర్పోలు చంద్రారెడ్డి రిసార్టులో మంగళవారం రాత్రి జరుగుతున్న రేవ్ పార్టీని ఎస్‌వోటీ బృందం, మహేశ్వరం పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. దీనిలో 72 మందిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. గాజుల రామారానికి చెందిన తిరుపతిరెడ్డి, రాక్ స్టార్ ఫెర్టిలైజర్స్ సైదారెడ్డి వివిధ ప్రాంతాలకు చెందిన డీలర్స్‌తో రేవ్ పార్టీ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# 18న బీసీ బంద్‌లో పాల్గొంటాం బీఆర్ఎస్ బీసీ నేతలు



**హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్ల సాధనకు మద్దతుగా ఈ నెల 18న బీసీ జేఏసీ చేపట్టబోయే బీసీ బంద్‌లో పాల్గొంటామని బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో వీరు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ భవన్ నుంచే వెళ్లి బీసీ బంద్‌లో పాల్గొంటాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామా చేయడానికి చూసింది. కానీ ఆ డ్రామా వర్కవుట్ కాలేదు. మేము అసెంబ్లీ లోనే చెప్పినం.. ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందని. కుల గణన సరిగా జరగలేదు. కులగణన సర్వే పత్రంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటో పెట్టడం తప్పు అని వారు పేర్కొన్నారు. గవర్నర్ వద్దకు తీర్మానం వెళ్ళక ముందే ఢిల్లీలో ధర్నా చేశారు. మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ధర్నాకు రాలేదు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి ఎంజాయ్ చేసి వచ్చారు. పార్టీల పరంగా ఎన్నికలకు వెళ్తామంటే తాము ఒప్పుకోమన్నారు. 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకనే ఎన్నికలకు వెళ్లాలి. చట్ట పరంగా షెడ్యూల్ 9 ప్రకారం ఎన్నికలకు పోవాలి. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వారి వెంట పడుతూనే ఉంటాం. 17 నెలల నుంచి కాంగ్రెస్ నిద్ర పోయింది. చట్టమే లేనిది జడ్జిలు తీర్పు ఎలా ఇస్తారు. అందరూ ఈ నెల 18వ తేదీన న బంద్‌కు సహకరించాలి. ప్రతి బీసీ బిడ్డ బంద్‌లో పాల్గొనాలని తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# సింగరేణి కార్మికుల సమస్యలపై మడమ తిప్పేది లేదు'




**రామవరం, అక్టోబర్ 16 :** సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, సింగరేణి మనుగడ కాపాడాలంటే కొత్త బొగ్గు బ్లాకులు రావాలని ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం వీ కే సీ ఎం, పీవీకే 5 గనుల్లో పర్యటించి గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం ఏరియా జీఎం షాలెం రాజుతో సమావేశమైయ్యారు. ఏరియాలోని వీ కే సీ ఎం, పీవీకే 5 గనుల్లో విస్తృతంగా పర్యటించి కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సింగరేణి కార్మిక సమస్యల పట్ల మడమ తిప్పకుండా పోరాడుతామన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సొంతింటి పథకం అమలు చేయాలని, కార్మికులకు ఇన్‌కం ట్యాక్స్ రద్దు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు. స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న డిమాండ్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఏఐటీయూసీ నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించుకున్నారని నేడు ప్రైవేటీకరణ వల్ల ఆ హక్కులు ఒక్కక్కోటిగా కోల్పోయే పరిస్థితి వస్తుందని, సింగరేణిలో ప్రైవేటీకరణ అయితే పర్మినెంట్ ఉద్యోగుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఏఐటీయూసీ నాయకులు శేషగిరి రావు, విఠల్ రావు, రాజ్ బహద్దూర్ గౌర్, యూనియన్ కొమురయ్య దశాబ్దాల కిందటే చేసిన పోరాటాల ఫలితంగా దీపావళి బోనస్, లాభాల వాటా, పెన్షన్ స్కీమ్ లు సాధించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ నిలుపుదల సరైంది కాదన్నారు .

# మంత్రి కూతురి ఆరోపణలపై విచారణ చేయాల్సిందే



**హైదరాబాద్, అక్టోబర్ 16:** డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వివాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు స్పందించారు. గురు వారం మీడియాతో మాట్లాడుతూ.. సిమెంట్ ఫ్యాక్టరీ యజ మానిని బెదిరించడంలో పెద్దవారి హస్తముందని కొండా కుటు ంబ సభ్యులు అంటున్నారని.. దీని వెనుక ఎవరెవరు ఉన్నారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. 'పోలీసులు ఓ మంత్రి ఇంట్లోకి వెళ్ళారు. మంత్రి కూతురు.. సీఎం రేవంత్ రెడ్డితో పాటు అనేక మందిపై ఎలిగేషన్ చేశారు. సిమెంట్ కంపెనీల యజమానులను బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పారు. కాంగ్రెస్, కరెప్షన్ సమానంగా ప్రయాణం చేస్తున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దీనిపై వివరణ ఇవ్వాలి. ఇది దోచుకునే ప్రభుత్వంగా మారిపోతోంది. టికెట్‌లు కూడా దోచుకునే వారికే ఇస్తున్నారు' అని మండిపడ్డారు. మంత్రి కూతురు చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దోచుకున్న సొత్తు పంచుకుంటున్నారని.. ఇప్పుడు దోచుకున్న సొత్తు పెంచుకునేందుకు తప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం దోచుకునే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణను దోచుకున్న పార్టీలను ఓడించాలన్నారు. కాంగ్రెస్ డీఎన్ఏ.. అవినీతి, తప్పుడు పాలన, దోపిడీ అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలపాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని బీజేపీరాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వెల్లడించారు. రామచంద్ర రావు ఇంకా మాట్లాడుతూ.. స్థానికంగా తయారైన వస్తువులు కొనుగోలు చేసే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. చేతి వృత్తులు భారత దేశంలో అనేక వస్తువులు ఉన్నాయని.. భూవనగిరి, గద్వాల, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో చేతి వృత్తులకు ప్రత్యేకత ఉందని తెలిపారు. ఇలాంటి వృత్తి చేసేవారు ఈ మధ్య ఆత్మహత్యలు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. వీరికి ఉపాధి అవకాశాలు కల్పించేలా స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని బీజేపీ ఆలోచన చేస్తోందన్నారు. భారత వస్తువులకు బయట కూడా డిమాండ్ రావాలని.. ఈ ప్రభావం ఆర్థిక వ్యవస్థపై కూడా ఉంటుందన్నారు. బీజేపీ వచ్చిన తర్వాత లెఫ్ట్ వింగ్ ఎక్ట్రీమిజంను నిర్మూలిస్తామని చెప్పామని.. నిన్న అనేక మంది మావోలు ప్రభుత్వం ముందు లొంగిపోయారన్నారు. చాలామంది అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ లొంగి పోయారనితెలిపారు. లెఫ్ట్ వింగ్ ఎక్ట్రీమిజం ఫ్రీ భారతదేశంగా మారుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వెల్లడించారు.


# మమ్మల్ని వదిలేయండి అని రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకొని మొక్కాలా



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కూతురు సుష్మిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మమ్మల్ని వదిలేయండి అని రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకొని మొక్కాలా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మా అమ్మను ఇష్టమొచ్చినట్లు తిట్టేవాడు. ఢిల్లీలో ఖర్గేతో మీటింగ్‌లో మా అమ్మను రేవంత్ రెడ్డి తిడితే ఆరోజు మా అమ్మ ఎంతో ఏడ్చింది అని సుష్మిత తెలిపారు. రేవంత్ రెడ్డి తమ్ముళ్లు తెలంగాణలో మొత్తం భూములు కబ్జా చేస్తున్నారు. మంచిరేవులలో విల్లాలు కట్టుకున్న కొందరు వ్యక్తులు దారి కోసం ఎండోమెంట్ భూమిని అడిగారు.. అది ఇస్తే పక్కన ప్రైవేట్ ల్యాండ్ ఇస్తామని అన్నారు. ఈ ఫైల్ మీద కొండా సురేఖ సంతకం చేస్తే, జపాన్‌లో ఉన్న రేవంత్ రెడ్డి ఆ ఫైల్‌ను ఆపించాడు. ఎందుకంటే రేవంత్ రెడ్డి తమ్ముళ్లు ఆ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారు.. అందుకే మా అమ్మ సంతకం పెట్టిన ఫైల్‌ను రేవంత్ రెడ్డి ఆపేశాడని సుష్మిత పేర్కొన్నారు. ఆ ఇద్దరు మంత్రులు, సీఎం తప్పనిన్నటి నుంచి మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద హైడ్రామా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయినా కూడా ఇప్పటి వరకు కొండా సురేఖతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడలేదని తెలుస్తోంది. ఇక పలువురు మంత్రులు సురేఖకు సంఘీభావం తెలిపినట్లు సమాచారం. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మినహా మిగిలిన మంత్రుల సంఘీభావం తెలిపారని వార్తలు వినిపిస్తున్నాయి. క్యాబినెట్లో నిన్నటి హైడ్రామాపై చర్చిద్దామని కొండా సురేఖకు కొందరు మంత్రులు హామీ ఇచ్చారని సమాచారం. తాజాగా డిప్యూటీ సీఎంతో కొండా సురేఖ, సుష్మిత భేటీ ఈ పరిణామాల నేపథ్యంలో ప్రజా భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి కొండా సురేఖ, ఆమె కూతురు సుష్మిత భేటీ అయ్యారు. నిన్న రాత్రి జరిగిన పరిణామాలన్నింటిని భట్టికి సురేఖ వివరించారు. కాసేపట్లో మీనాక్షి నటరాజన్‌ను కొండా సురేఖ కలవనున్నట్లు తెలుస్తోంది.

# అవినీతి కేసులో డీఐజీని అరెస్టు చేసిన సీబీఐ

**న్యూఢిల్లీ:** పంజాబ్ పోలీసు శాఖలో రోపర్ రేంజ్‌కు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్న హర్‌చరణ్ సింగ్ బుల్లార్‌ను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. మొహాలీ ఆఫీసు నుంచి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అవినీతి కేసులో హర్‌చరణ్ సింగ్ బుల్లార్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇదే కేసులో మరో ప్రైవేటు వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. హర్‌చరణ్ బుల్లార్ ఆఫీసుతో పాటు ఇళ్లు, ఇతర ప్రదేశాల్లోనూ సోదాలు జరిగాయి. రోపర్ రేంజ్ డీఐజీ బుల్లార్‌ను పంచకులకు తీసుకెళ్లారు. ఆ తర్వాత ఆయన్ను మళ్లీ వెనక్కి తీసుకువచ్చారు. ఫతేఘర్‌కు చెందిన ఓ స్క్రాప్ డీలర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా చండీఘడ్‌లోని సీబీఐ అధికారులు డీఐజీని అరెస్టు చేశారు. అయితే బుల్లార్ అరెస్టు గురించి సీనియర్ పోలీసు అధికారులు ఎటువంటి విషయాన్ని వెల్లడించడం లేదు. 2024, నవంబర్ 27వ తేదీన రోపర్ రేంజ్ డీఐజీగా బుల్లార్ బాధ్యతలు స్వీకరించారు. దానికి ముందు ఆయన పాటియాలా రేంజ్ డీఐజీగా చేశారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సాగిన యుద్ద్ నషేయాన్ విరుద్ కార్యక్రమ ంలో చురుకుగా ఆయన పాల్గొన్నారు. పంజాబ్ మాజీ డీజీపీ మెహల్ సింగ్ బుల్లార్ కుమారుడే హర్‌చరన్ సింగ్ బుల్లార్. డ్రగ్ స్మగ్లింగ్ కేసులో అకాలీ నేత బిక్రం సింగ్ మంజితాను విచారించిన బృందానికి సిట్ అధిపతిగా చేశారు.



# మీ 4వ భార్యకు నెలకు రూ.30 వేలు చొప్పున ఇవ్వాల్సిందే ఎంపీకి తేల్చి చెప్పిన హైకోర్టు

**న్యూఢిల్లీ:**: తన 4వ భార్యకు నెల నెలా భరణం చెల్లించాలని సమాజ్‌వాదీ పార్టీ నేత మొహీబుల్లా నద్వీని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకునేందుకు అవకాశం ఇవ్వాలన్న ఎంపీ అభ్యర్థనకు కోర్టు అంగీకరించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పును ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. తన నాలుగో భార్యతో గల వైవాహిక వివాదానికి సంబంధించి ఓ ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ నద్వీ హైకోర్టును ఆశ్రయించారు. సామరస్య పూర్వకంగా వివాదాన్ని పరిష్కరించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు కోర్టుకు తెలిపారు. ఇందుకు అంగీకరించిన న్యాయస్థానం కేసును మీడియేషన్ సెంటర్‌కు బదిలీ చేసింది. వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించే అవకాశం కనిపిస్తోందని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఇందుకు ఎంపీకి మూడు నెలల గడువు ఇచ్చింది. ఈలోపు రూ.55 వేల డిపాజిట్‌ను సమర్పించాలని నద్వీని ఆదేశించింది. ఈ డిపాజిట్‌లో రూ.30 వేలు భరణం కింద భార్యకు జారీ అవుతుందని పేర్కొంది. ఈ డిపాజిట్ చెల్లించకపోయినా, ఆ తరువాత నెల నెలా భరణం సమయానికి చెల్లించడంలో విఫలమైనా మధ్యంతర ఉత్తర్వులు ఆటోమేటిక్‌గా రద్దయిపోతాయని హెచ్చరించింది.



# మహాఘట్ బంధన్‌లో అంతర్గత కుమ్ములాటలు

**బిహార్ :**బిహార్‌లో ప్రతిపక్ష కూటమి మహాఘట్‌బంధన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు బీజేపీ అధ్యక్షుడు దిలీప్ జైశ్వాల్?. వారి కూటమిలో అంతర్గత కుమ్ములాటలు తలెత్తినట్లు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ సమస్యలు మరింతగా ముదిరి కూటమిని బలహీనం చేస్తాయని జోస్యం చెప్పారు. వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ అధినేత ముఖేశ్ సాహ్నీకి మద్దతుగా నిలిచారు దిలీప్ జైశ్వాల్. ప్రతిపక్ష కూటమిలో ఆయనకు సరైన గౌరవం దక్కడం లేదని ఆరోపిం చారు. "మహాఘట్‌బంధన్‌లో అంతర్గత కుమ్ములాటలు జరుగుతున్నాయి. ఆర్?జేడీ, కాంగ్రెస్? మధ్య టగ్? ఆఫ్ వార్ నడుస్తోంది. ఇది వారి చాలా సహజమైన విషయం. భవిష్యత్తులో కూడా ఇది కొనసాగుతుంది. అందుకే ఓటర్లు ఎన్?డీఏకు మద్దతుగా నిలుస్తున్నారు. ముఖేస్ సాహ్నీకి ప్రతిపక్ష కూటమిలో అన్యాయం జరుగుతుంది. ఆయన ఎన్?డీఏలో ఉన్నప్పుడు ఎంతో గౌరవం దక్కింది. ఒకవేళ ముఖేస్ సాహ్నీని కాంగ్రెస్?, ఆర్‌జేడీ ఇలానే అగౌరవపరిస్తే అది వారికే తిరిగి నష్టం కలుగుతుంది. ప్రతిపక్ష కూటమి మహాఘట్?బంధన్?కు సంబంధించిన అనేక మాధ్యమాల్లో ముఖేశ్ సాహ్నీని కించపరిచేలా ప్రచారం చేస్తున్నారు."దిలీప్ జైశ్వాల్, బిహార్‌బీజేపీ అధ్యక్షుడుకాంగ్రెస్, ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్?బంధన్?పై తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు దిలీప్. సీట్ల సర్దుబాటుపై ప్రతిపక్ష కూటమిలో వివాదం నెలకొందని, అందుకే ఇంకా ఎలాంటి ప్రకటన చేయలదేని అభిప్రాయపడ్డారు. బిహార్ ప్రజల నమ్మకం ఎన్‌డీఏ పక్షానే ఉందని చెప్పారు. "బీజేపీ పోటీ చేయబోయే 101 స్థానాల్లో అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించాం. సీట్ల సర్దుబాటుతో పాటు అభ్యర్థులను అందరికంటే ముందుగా ఎన్‌డీఏ ప్రకటించింది. కానీ మహాఘట్?బంధన్?లో ఇంకా గొడవలు జరుగుతున్నాయి. అందుకే సీట్ల సర్దుబాటుపై ఎలాంటి నిర్ణయం తీసుకోవట్లేదు. ఈ విషయం ప్రజలకు కూడా అర్థమైంది. ఆర్‌జేడీ, కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటైతే రాష్ట్ర పరిస్థితి ఏంటి అందుకే ప్రజలు ఎన్‌డీఏ పక్షాన నిలిచారు." అని దిలీప్? అన్నారు. బిహార్‌లో 243 నియోజకవర్గాలు ఉండగా, ఎన్‌డీఏ కూటమిలో ఇప్పటికే సీట్ల పంపకం పూర్తైంది. దీని ప్రకారం బీజేపీ– 101 స్థానాలు, ముఖ్యమంత్రి నితీశ్? కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ)– 101 సీట్లు కేటాయించారు. ఇక కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)– 29 సీట్లు, కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్‌ఏఎం)– 6 సీట్లు, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుశ్వాహా సారథ్యంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎ ల్ఎం)– 6 సీట్లలో పోటీ చేయనున్నాయి. కాగా, ఇప్పటికే బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం పోటీ చేసే అభ్యర్థుల జాబితాను బీజేపీ వెల్లడించింది. మంగళవారం 71 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసిన బీజేపీ, ఆ తర్వాత రెండు దశల్లో మిగిలిన వారిని ప్రకటించింది. అటు జేడీయూ సైతం రెండో విడత అభ్యర్థుల జాబితా విడుదల చేసింది. బుధవారం విడుదల చేసిన తొలి జాబితాలో 57 మందికి చోటు కల్పించిన జేడీయూ, తాజా లిస్టులో మరో 44 మంది పేర్లను ప్రకటించింది. అయితే, తొలి జాబితాలో చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్‌జన్ శక్తి కోరుకున్న ఐదు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసిన జేడీయూ, తుది జాబితాలోనూ ఆ పార్టీ కావాలనుకున్న మరో నాలుగు నియోజకవర్గాలకూ అభ్యర్థులను ఖరారు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. 243 నియోజకవర్గాలున్న బిహార్‌లో ఎన్డీయే తమకు కేటాయించిన మొత్తం 101 సీట్లకు సీఎం నీతీశ్ కుమార్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. 37 మంది ఓబీసీ, 22 మంది ఈబీసీ, జనరల్ కేటగిరీ నుంచి 22 మంది, 15 మంది ఎస్సీ, ముస్లీం అభ్యర్థులకు తమ జాబితాల్లో చోటు కల్పించింది.





# ప్రతిపక్ష కూటమి సీట్ల షేరింగ్‌లో ప్రతిష్ఠంభన

**బీహార్:** బీహార్ లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్‌ల పర్వం జోరుగా సాగుతోంది. ఎన్డీయే కూటమి అభ్యర్థులు మాత్రమే నామినేషన్‌లు దాఖలు చేస్తున్నారు. ఎందుకంటే ప్రతిపక్ష మహాఘట్బంధన్ లో ఇంకా సీట్ల పంపకాల పంచాయతీ తెగలేదు. ఈ క్రమంలో ఆర్జేడీ అధినేత ) లాలూ ప్రసాద్ యాదవ్ తో.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జరుపుతూ సీట్ల సర్దుబాటుపై చర్చిస్తున్నట్లు తెలిసింది. సీట్ల పంపకాల్లో ముందున్న ఎన్డీయే కూటమి పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. అయినప్పటికీ విపక్ష ఇండియా కూటమిలో పార్టీలు మాత్రం సీట్ల పంపకాలపై ఏకాభిప్రాయానికి రావడం లేదు. కాంగ్రెస్‌కు దాదాపు 50 సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ సిద్ధంగా ఉండగా.. కాంగ్రెస్ మాత్రం కనీసం 60 స్థానాలు కేటాయించాలని పట్టుపడుతున్నట్లు తెలిసింది. కానీ తమ పార్టీకి పట్టున్న స్థానాలను వదులుకునేందుకు ఆర్జేడీ సిద్ధంగా లేదు. దాంతో సీట్ల షేరింగ్ కొలిక్కి రావడం లేదని తెలుస్తోంది. రాష్ట్రస్థాయిలో రెండు పార్టీల నేతలు పలు దఫాలుగా చర్చలు జరిపినా ఈ అంశం తేలలేదు. దాంతో కాంగ్రెస్ హైకమాండ్ నేరుగా రంగంలోకి దిగింది. ఖర్గే, రాహుల్ ఇద్దరూ లాలూతో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. చర్చలు కొలిక్కి వస్తేనే ప్రతిపక్ష కూటమి అభ్యర్థుల నామినేషన్‌ల దాఖలుకు లైన్ క్లియర్ కానుంది.



# గుజరాత్ కేబినెట్ సంచలన నిర్ణయం

**అహ్మదాబాద్:** గుజరాత్ రాష్ట్ర క్యాబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. గుజరాత్ కేబినెట్‌లోని మంత్రులంతా (గురువారం) రాజీనామా చేశారు. సీఎం భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన 16మంది మంత్రులంతా తమ పదవులకు గుడ్ బై చెప్పారు. కాగా, మరికాసేపట్లో గవర్నర్‌ను ముఖ్యమంత్రి భూపేంద్ర కలవనున్నారు. అయితే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేయాలని నిర్ణయించడంతో మంత్రులంతా రాజీనామా చేయాల్సి వచ్చింది. (శుక్రవారం) కొత్త మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు 'గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మంత్రివర్గాన్ని శుక్రవారం మధ్యాహ్నం 12:39 గంటలకు విస్తరించనున్నారు' అని వెల్లడిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే, మంత్రివర్గ విస్తరణలో భాగంగా సగం మంది వరకూ పాత మంత్రులే ఉండొచ్చని తెలుస్తోంది. అలాగే 10 మంది వరకూ కొత్త వారిని మంత్రులుగా తీసుకునే అవకాశం ఉందని సమాచారం. ధర్మేంద్ర సిన్హ్, రిషికేశ్ పటేల్, ముఖేష్ పటేల్, భూపేంద్రసింగ్ చుడాసమా తిరిగి తమ మంత్రి పదవులను దక్కించుకునే అవకాశం ఉందని.. కొత్త మంత్రివర్గం త్వరలో కొలువుతీరనుంది. పరిపాలనలో నూతన ఉత్సాహం నింపాలన్న లక్ష్యంతో ఈ మార్పులు చేస్తున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గుజరాత్ కొత్త కేబినెట్ విస్తరణ జరగనుంది. ప్రస్తుతం గుజరాత్ కేబినెట్‌లో మొత్తం 17 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది క్యాబినెట్ ర్యాంక్, మరొక ఎనిమిది మంది రాష్ట్ర మంత్రులు(వీరు ఒక కేబినెట్ మంత్రికి సహాయంగా పని చేస్తారు లేదా చిన్న శాఖలను స్వతంత్రంగా చూసుకుంటారు). కొత్త కేబినెట్‌లో సుమారు పది మంది కొత్త మంత్రులు చేరే అవకాశం ఉందని, అలాగే ప్రస్తుత మంత్రుల్లో సగం మందిని మార్పు చేసే అవకాశముందని బీజేపీ వర్గాలు నుంచి అందుతున్న సమాచారం. గుజరాత్ అసెంబ్లీలో మొత్తం 182 సభ్యులు ఉన్నారు. రాజ్యాంగ ప్రకారం రాష్ట్ర మంత్రివర్గంలో గరిష్ఠంగా 15 శాతం మంది సభ్యులు అంటే 27 మంది మంత్రులు ఉండవచ్చు. అందువల్ల కొత్త కేబినెట్ ఏర్పాటులో మరికొందరికి చోటు దక్కే అవకాశం ఉంది. ఇటీవలే రాష్ట్ర మంత్రి జగదీశ్ విశ్వకర్మను బీజేపీ గుజరాత్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు. అలాగే కనుభాయ్ దేశాయ్, రాఘవ్జీ పటేల్, కున్వర్జీ బవలియా, మురుభాయి బెరా స్థానంలో కొత్త వారిని తీసుకునే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాగా, ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో సీఎం పటేల్ సహా 17మంది మంత్రులు ఉన్నారు. ఎనిమిది మంది క్యాబినెట్ స్థాయి మంత్రులు కాగా.. మిగతా వారు సహాయ మంత్రులుగా ఉన్నారు. గుజరాత్ అసెంబ్లీలో మ్మొత్తం 182 మంది సభ్యులు ఉన్నారు. ఈ 182 మంది సభ్యులున్న అసెంబ్లీలో 27 మంది లేదా మొత్తం సభలో 15శాతం మంది మంత్రులు ఉండొచ్చు. మరోవైపు నూతన మంత్రివర్గ ప్రమాణస్వీకారానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరవుతారని భావిస్తున్నారు. ఈ మేరకు గురువారం నాటికి బీజేపీ ఎమ్మెల్యేలంతా గాంధీనగర్‌కు చేరుకోవాలని పార్టీ సైతం ఆదేశాలు జారీ చేసింది. అయితే, మంత్రి పదవులు ఎవరెవరికి దక్కుతాయనే అంశం ఇప్పుడు గుజరాత్ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.



# నిమిషప్రియ మరణశిక్ష పై స్టే కొనసాగుతోంది

**ఢిల్లీ:**యెమెన్ లో మరణశిక్షను ఎదుర్కొంటున్న భారత నర్సు నిమిష ప్రియకు శిక్ష అమలుపై స్టే కొనసాగు తున్నదని గురువారం కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ఈ కేసులో ఇప్పటివరకు ఎలాంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకోకపోవడం గమనార్హమని పేర్కొంది. భారతీయ నర్సు నిమిష ప్రియను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం దౌత్యమార్గాలను ఉపయోగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. తాజాగా ఆ మరణశిక్ష గురించి ప్రశ్నించింది. ఆమెకు చట్టపరమైన సహకారం అందిస్తున్న 'సేవ్ నిమిషప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్' తరపు న్యాయవాది స్పందిస్తూ.. శిక్ష అమలుపై స్టే కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ వెంకటరమణి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఈ కేసులోకి కొత్త మధ్యవర్తి వచ్చారని, ఇప్పటివరకు ఈ కేసులో తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకోకపోవడం మంచి విషయమని అన్నారు. వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం కేసును జనవరికి వాయిదా వేసింది. అయితే ఏవైనా అత్యవసర పరిస్థితులు ఉంటే ముందస్తు లిస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించిందికాగా నిమిష ప్రియ నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి తలాల్ అదిబ్ మెహది భాగస్వామ్యంతో అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. భారత ప్రభుత్వం, మత పెద్దల ప్రయత్నాలతో ప్రస్తుతం ఆమె ఉరిశిక్ష స్టే కొనసాగుతోంది.




# కరూర్ దుర్ఘటనకు కారణం విజయ్ ఆలస్యమే

**కరూర్ :** కరూర్ లో 'తమిళగ వెట్టి కళగం' (టీవీకే) రోడ్‌షోలో తొక్కిస లాట జరిగి 41 మంది మృతి చెందటానికి ఆ పార్టీ నాయకుడు ఏడు గంటలు ఆలస్యంగా రావటమే కారణమని ముఖ్యమంత్రి స్టాలిన్‌ప్రకటించారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కరూరులో జరిగిన దుర్ఘటన రాష్ట్రంలోని ప్రజలందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆ దుర్ఘటనలో మృతిచెందిన 41 మంది కుటుంబాలకు సభాముఖంగా తన ప్రగాఢ సంతాపం ప్రకటిస్తున్నానన్నారు. కరూర్‌లో రోడ్‌షో జరిపేందుకు టీవీకే స్థానిక నాయకులు ముందుగా అడిగిన ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బంది అధికంగా ఉంటుందనే పోలీసులు అనుమతి నిరాకరించారని తెలిపారు. సెప్టెంబర్ 25న లైట్‌హౌస్ కార్నర్, ఉళవర్ సంత (రైతు బజార్) ప్రాంతాల్లో రోడ్ షోకు అనుమతి కోరారని, ఆ ప్రాంతాల్లో భద్రత కల్పించడం కష్టమని పోలీసులు అనుమతి నిరాకరించారని చెప్పారు. చివరకు టీవీకే కరూర్ వెస్ట్ జిల్లా కార్యదర్శి కోరిక మేరకు 11 నిబంధనలతో వేలుచ్చామిపురం వద్ద రోడ్‌షోకు అనుమతించినట్లు చెప్పారు. కరూర్ రోడ్‌షోకు పటిష్టమైన భద్రత కల్పించలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయని, రెండు రోజుల క్రితం అక్కడ అన్నాడీఎంకే నేత ఈపీఎస్ రోడ్‌షో ప్రశాంతంగా ముగిసిందని, ఆ రోడ్‌షోకు సుమారు 300 మంది పోలీసులతో భద్రత కల్పించామని గుర్తు చేశారు. అదే సమయంలో సెప్టెంబర్ 27 రాత్రి జరిగిన టీవీకే రోడ్‌షో సందర్భంగా కరూరు జిల్లా ఎస్పీ నాయకత్వంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని,ముగ్గురు ఎస్పీలు, ఐదుగురు డీఎస్పీలు, 18 మంది సీఐలు, 75 మంది ఎస్‌ఐలు, సాయుధ దళాలు సహా 5 వందల మందికి పైగా పోలీసులతో బందోబస్తు కల్పించినట్టు తెలిపారు. అంతే కాకుండా పొరుగు జిల్లాల నుండి ఓ ఎస్పీ. ఇద్దరు సీఐలు, 89 మంది ఎస్‌ఐలు, 60 మంది సాయుధ దళ కానిస్టేబుళ్లు, టాస్క్‌ఫోర్స్‌కు చెందిన 20 మంది కానిస్టేబుళ్లు సహా 91 మందితో భద్రతను పెంచామని స్టాలిన్ వివరించారు. రోడ్‌షోకు సుమారు 10 వేల మంది దాకా వస్తారని టీవీకే నిర్వాహకులు పోలీసు ఉన్నతాధికారులకు తెలిపారని, అయితే టీవీకే నేత ప్రయాణించిన వాహనాన్ని వెంబడిస్తూ వేల సంఖ్యలో జనాలు వేలుచ్చామిపురం చేరుకోవటంతో తొక్కిసలాట జరిగాయని వివరించారు.



# దెబ్బకు పరార్ పాక్ సైనికుల దుస్తులను బహిరంగంగా ప్రదర్శించిన తాలిబన్లు

**న్యూఢిల్లీ:** అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లు పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత ఆ దేశ విదేశాంగ మంత్రి తొలిసారిగా భారత్‌లో పర్యటించారు. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ పునరుద్ధరించాయి. అయితే దీనిపై దాయాది పాకిస్థాన్ తన అక్కసును వెళ్లగక్కింది. తాలిబన్లు భారత్‌కు దగ్గరవుతుండటంతో ఆగ్రహించిన పాక్ పాలకులు తమ సైన్యాన్ని ఉసిగొల్పారు. అఫ్ఘాన్‌లోనికాందహార్ ప్రావిన్స్, పాక్‌లోని బలోచిస్థాన్ ప్రాంతం మధ్య ఉన్న కీలక సరిహద్దు జిల్లా స్పిన్ బోల్దక్‌లో మంగళవారం అర్ధరాత్రి పాక్ సైనికులు దాడులకు పాల్పడ్డారు. దీంతో 15 మంది మరణించగా, 100 మందికిపైగా గాయపడ్డారని అఫ్ఘాన్ పాలకులు ప్రకటించారు. దీనికి ప్రతిగా తాలిబన్ బలగాలు పాక్ సైనికులపై దాడులకు దిగాయి. పాకిస్థాన్‌లోని చమన్ జిల్లా, అఫ్ఘాన్‌లోని బోల్దక్ జిల్లాలో ఉభయ దేశాలకు చెందిన సైనిక దళాలు పరస్పరం కాల్పులు జరుపుకున్నారు. మరోవైపు స్పిన్ బోల్దక్‌లో తమ సైనిక స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ సైన్యం ఉపయోగించిన యుద్ధ ట్యాంకును స్వాధీనం చేసుకున్న తాలిబన్ బలగాలు, పాక్ సైనిక ఔట్‌పోస్టుపై మెరుపు దాడి చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ సందర్భంగా పాక్ సైనికులు పరారైనట్లు, కొంత మందిని బంధించినట్లు, భారీగా ఆయుధాలు, ఆహార పదార్థాలను స్వాదీనం చేసుకున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.




# భారత సైన్యం అసాల్ట్ రైఫిల్‌లకు సరికొత్త నైట్ సైట్

**ఢిల్లీ:** భారత సైన్యం కోసం రక్షణ మంత్రిత్వ శాఖ కీలక ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు సైన్యానికి 716 అసాల్ట్ రైఫిల్‌లకు సరికొత్త నైట్ సైట్‌లను అందించడానికి భారత రక్షణ మంత్రిత్వ శాఖ నిన్న(బుధవారం) ఒప్పందంపై సంతకం చేసింది. అనుబంధ ఉపకరణాలతో పాటు 7.6251 మిమీ 16 అసాల్ట్ రైఫిల్ కోసం నైట్ సైట్స్ కోసం రూ.659.47 కోట్లు కేటాయించినట్లు తెలిపింది. ఈ నైట్ సైట్‌లు తక్కువ కాంతిలో లేదా రాత్రిపూట సైనికులు సమర్థవంతంగా కాల్పులు జరపడానికి సహాయపడతాయి. అలాగే రైఫిల్ సమర్థవంతమైన పరిధిని పూర్తిగా ఉపయోగించుకునేలా చేస్తాయి. భారతదేశంలోనే ఈ నైట్ సైట్‌లను తయారు చేయడానికి లిమిటెడ్, మెడ్‌బిట్ టెక్నాలజీస్ కన్సార్టియం ఒప్పందం కుదుర్చుకుంది. నైట్ సైట్లు స్టార్లిట్ పరిస్థితులలో కూడా 500 మీటర్ల సమర్థవంతమైన లక్ష్యాలను చేధిస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం రైఫిల్‌కు అమర్చబడిన నైట్ సైట్స్ గణనీయమైన మెరుగుదలను అందిస్తాయన్నారు. ఈ ఒప్పందం 51 శాతానికిపైగా దేశీయ రక్షణ తయారీలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. ఇది దేశీయ రక్షణ పరిశ్రమ సామర్థ్యాలను పెంచుతుంది. అలాగే.. తయారీ ముడిసరుకు సరఫరా చేస్తున్న చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అవకాశాలను సృష్టిస్తుంది.



# మిత్రమండలి అందరి అంచనాలను నిజం చేసిందా




సినిమా పేరు: మిత్రమండలితారాగణం: ప్రియదర్శి, నిహారిక ఎన్ఎం, రాగ్ మయూర్, విష్ణు ఓయి, ప్రసాద్ బెహరా.దర్శకత్వం: విజయేందర్నిర్మాతలు: కల్యాణ్ మంతెన, భానుప్రతాప, డా.విజేందర్‌రెడ్డి తీగలసమర్పణ: బన్నీవాస్‌విడుదలకు ముందే ప్రచారం మూలంగా ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. 'జాతిరత్నాలు' స్థాయిలో నవ్విస్తారనే నమ్మకం జనాలకు కుదిరింది. ఈ సినిమా ఎప్పుడెప్పుడు థియేటర్లలోకి వస్తుందా? చూద్దామా.. అని ఆడియన్స్ కూడా బాగానే ఎదురు చూశారు. పైగా నవ్వించడానికే అన్నట్టు సినిమా అంతా హాస్యనటులతో నింపేయడంతో కాస్త నవ్వుకోవడానికి 'మిత్రమండలి' కరెక్ట్ అని అంతా ఫిక్సయిపోయారు. ఇన్‌స్టా వీడియోల ద్వారా పాపులర్ అయిన నీహారిక ఈ సినిమాలో హీరోయిన్‌గా పరిచయం అవుతుండటం కూడా ఓ విధమైన ఆసక్తికి కారణం అయ్యింది. మొత్తంగా గురువారం 'మిత్రమండలి' థియేటర్లలోకి అడుగుపెట్టారు. మరి అందరి అంచనాలనూ నిజం చేశారా? లేదా? తెలుసుకునేముందు.. ముందు కథలోకి వెళ్దాం.కథనారాయణ ఆ ఊరి పెద్దమనిషి (వీటీ గణేశ్). తనకు అణువణువునా కులగజ్జి. కులాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే అవుదామనుకుంటాడు. ఇంతలో అతనికి అనుకోని షాక్ ఎదురవుతుం ది. తన కూతురు స్వేచ్ఛ (నిహారిక) వేరెవర్నో ప్రేమించి, ఇంట్లో నుంచి చెప్పకుండా పారిపో తుంది. ఈ విషయం బయట పొక్కితే తన కులం తనను వెలి వేస్తుందనే భయంతో ఆ ఊరి ఎస్ఐ సాగర్ (వెన్నెల కిశోర్)ని కలిసి సీక్రె ట్‌గా తన కూతుర్ని వెతకమని ప్రాధేయపడతా డు. తన కూతుర్ని ఎలాగైనా తీసుకొచ్చి తన పరువు కామడని వేడుకుంటాడు. ఇంతలో ఇంపార్టెంట్ క్యారెక్టర్ (సత్య) ఎంటరవుతాడు. అతని ద్వారా తన కూతురు మాయం కావడానికి ఓ నలుగురు కుర్రాళ్లు (ప్రియదర్శి, రాగ్‌మయూర్, విష్ణు ఓయి, ప్రసాద్ బెహరా) కారణం అని తెలుస్తుంది. ఆ నలుగురూ ఆ ఊళ్లో పనీపాటా లేని ఆవారా బ్యాచ్. అసలు స్వేచ్ఛకూ ఈ అవారా బ్యాచ్‌కూ గల సంబంధం ఏంటి? స్వేచ్ఛ కిడ్నాప్‌కి గురైందా? లేక లేచిపోయిందా? సాగర్ వీళ్లను పట్టుకున్నాడా? లేదా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథవిశ్లేషణ కేవలం నవ్వించడానికే తీసిన సినిమా ఇది. అయితే.. నవ్వించడం తేలికైన విషయం కాదు. ఏమాత్రం డోసు ఎక్కువైనా హాస్య కాస్తా అపహాస్యమై కూర్చుంటుంది. డోసు తగ్గితే.. ప్రయత్నం కాస్తా వృథా అవుతుంది. కామెడీ అంటే.. కొలత ప్రకారం ఉండాలి. అది అందరికీ సాధ్యం కాదు. దర్శకుడు సక్సెస్ అయ్యాడని చెప్పాలి. కథలో ఎక్కడా లాజిక్ అనేదే కనిపించదు. అందరూ నవ్వించడానికి ప్రయత్నిస్తుంటారు. ఆ ప్రయాత్నాల్లో కొన్ని సక్సెస్ అయ్యాయి. కొన్ని మిస్ ఫైరయ్యాయి. కథలో కామెడీ ఉంటే సినిమా ఎక్కువ కాలం జనాల హృదయాల్లో నిలుస్తుంది. ఈ సినిమా కథ విషయంలో డైరెక్టర్ ఇంకాస్త శ్రద్ధ పెడితే బావుండేది. ఇందులో నటించిన నటులంతా నవ్వించడంలో ఆరితేరినవారే. వారంతా తమ పని తాము చేసుకుపోయారు. అందరూ కష్టపడ్డారు. నవ్వించడానికి ప్రయత్నించారు. ముఖ్యంగా 'ఇంపార్టెంట్ క్యారెక్టర్' అంటూ వచ్చిన సత్య కామెడీ సినిమాకు హైలైట్.నటీనటులు ప్రియదర్శి, రాగ్‌మయూర్, విష్ణు ఓయి, ప్రసాద్ బెహరా అందరూ ఎప్పటిలాగే తమ పాత్రలకు న్యాయం చేశారు. తమదైన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. అయితే.. ప్రతి విషయాన్నీ అందరూ అరిచి చెప్పడం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. ఇక వెన్నెల కిశోర్, సత్య, వీటీ గణేశ్ అందరూ కూడా ఎప్పటిలాగా తన పాత్రలకు న్యాయం చేశారు. ఇక నిహారిక ఎన్ఎం కథానాయికగా ఆకట్టుకున్నది. అభినయంతోపాటు అందంతో కూడా మెప్పించింది.సాంకేతికంగా.దర్శకుడు కథ, కథనాల విషయంలో ఇంకాస్త జాగ్రత్త పడితే బావుండేది. అయితే.. ఉన్నంతలో జోష్‌గా కథను నడిపించాడు. అంతమంది నటులతో పనిచేయించుకోవడం కూడా అభినందించదగ్గ విషయమే. ధ్రువన్ సంగీతం బావుంది. పాటలు వినడానికీ, చూడ్డానికీ కూడా బావున్నాయి. నేపథ్య సంగీతం కథనానికి తగ్గట్టుగా ఉంది. ఛాయాగ్రహణం చెప్పుకోదగ్గంత గొప్పగా లేదు. ఎడిటర్‌కు ఇంకాస్త పని ఉందని అనిపిస్తుంది. మొత్తంగా కామెడీ సినిమాలను ఇష్టపడే వాళ్లకు 'మిత్రమండలి' నచ్చొచ్చు.బలాలుద్వితీయార్థం సత్య కామెడీబలహీనతలుకథ, అంతగా మెప్పించలేని హాస్యంరేటింగ్ 2.75/5

# ఆప్పుడిని కోల్పోయా షోలో కన్నీళ్లుపెట్టుకున్న బ్రహ్మానందం



తెలుగు సినీ పరిశ్రమలో హాస్యబ్రహ్మగా చరగాని సంతకం చేశారు బ్రహ్మానందం. ఆయన పేరు వింటేనే ప్రేక్షకుల పెదవుల పై కొన్ని దశాబ్దాలుగా వందలాది సినిమాల్లో నటిస్తూ ఎంతో మంది హృదయాల్లో చోటు సంపాదించుకున్నాడు. తెలుగులోనే కాకుండా దేశవ్యాప్తంగా స్టార్ హీరోలతోపాటు పాపులారిటీ అందుకున్న కమెడియన్ ఆయన. అలాగే స్టార్ హీరోల కంటేఎక్కువగా పారితోషికం తీసుకున్న హాస్యనటుడు కావడం విశేషం. ఇప్పటివరకు దాదాపు 1200లకు పైగా సినిమాల్లో నటించి గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించుకున్నారు. తన ప్రత్యేకమైన ఎక్స్‌ప్రెషన్స్, పర్ఫెక్ట్ టైమింగ్, నవ్వించే డైలాగ్స్‌తో 30 ఏళ్లుగా కోట్లాది మంది అభిమానులను అలరించాడు. సినీ హాస్య ప్రపంచంలో ఆయన లెజెండ్ గా చేసింది తన అద్భుతమైన నటనే.ఎంత పని చేశావ్ అమ్మడు! హీరోయిన్ వల్ల ఆగిపోయిన అభిమాని పెళ్లి..! కారణం తెలిసి షాక్ తిన్న బ్యూటీతెలుగు లెక్చరర్ అయిన బ్రహ్మానందం హాస్యం, యాక్టింగ్ పట్ల ఆసక్తి ఉండడంతో సినీరంగంవైపు అడుగులు వేశారు. కమెడియన్ గా కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత లెజెండ్రీ కమెడియన్ గా మారారు. ఎంతో మందికి బ్రహ్మానందం గురువు. ఇండస్ట్రీలోనే కాదు.. సోషల్ మీడియాలో మీమర్స్ కు కూడా బ్రహ్మానందం గురువు అయ్యారు. నెటిజన్స్ బ్రహ్మానందం గారిని మీమ్ గాడ్ అని పిలుస్తూ ఉంటారు. ఇటీవల బ్రహ్మానందం సినిమాల స్పీడ్ తగ్గించారు. అడపదడపా సినిమాలు చేస్తున్నారు బ్రహ్మానందం.అప్పుడు క్యూట్.. ఇప్పుడు యమా హాట్..! పాపను కొంచం పట్టించుకోండయ్యా.అలాగే పలు టీవీ షోల్లో పాల్గొంటున్నారు. తాజాగా ఆహాలో లో స్ట్రీమింగ్ అవుతున్న తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4కు హాజరయ్యారు బ్రహ్మానందం..ఈ ఎపిసోడ్ లో బ్రహ్మానందం తనదైన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. కాగా ఈ ప్రోమో చివరిలో బ్రహ్మానందం కన్నీళ్లు పెట్టుకోవడం చూడొచ్చు. లెజెండ్రీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం గురించి హోస్ట్ అడగ్గా.. ఆయనతో ఎంతో పెద్ద అనుబంధం ఉంది.. కుటుంబంతో సాన్నిహిత్యం ఉన్న మనిషి, మంచి మనిషి బాలసుబ్రహ్మణ్యం అంటూ చెప్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు బ్రహ్మానందం.

## ఏముంది కదా ఈషా రెబ్బా ఈ డ్రెస్‌లో అదిరిందబ్బా

అందాల ముద్దుగుమ్మ ఈషా రెబ్బా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా షర్ట్ బటన్స్ విప్పేసి, తన అందంతో ప్రతి ఒక్కరి మనసు దోచేస్తుంది.అందం, బ్యూటి ఈషా రెబ్బ గురించి ఎంత చెప్పినా తక్కువే. అంతక ముందు, ఆ తర్వాత అనే సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది.తెలుగు అందం, బ్యూటి ఈషా రెబ్బ గురించి ఎంత చెప్పినా తక్కువే. అంతక ముందు, ఆ తర్వాత అనే సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది.ఈ మూవీ తర్వాత చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటించింది, అలాగే కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా కూడా చేసి మెప్పించింది. అయితే ఈ బ్యూటీ తన నటనతో మంచి మార్కులు కొట్టేసినప్పటికీ అవకాశాలు మాత్రం నిల్ అని చెప్పాలి.ఈ మూవీ తర్వాత చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటించింది, అలాగే కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా కూడా చేసి మెప్పించింది. అయితే ఈ బ్యూటీ తన నటనతో మంచి మార్కులు కొట్టేసినప్పటికీ అవకాశాలు మాత్రం నిల్ అని చెప్పాలిబండిపోటు, సవ్యసాచి, అంతకముందు, ఆ తర్వాత, జీవితం అందంగా ఉంది, అరవింద సమేత, బెంగాల్ టైగర్, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఆహానా పెళ్లంట ఇలా చాలా చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకుంది. బండిపోటు, సవ్యసాచి, అంతకముందు, ఆ తర్వాత, జీవితం అందంగా ఉంది, అరవింద సమేత, బెంగాల్ టైగర్, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఆహానా పెళ్లంట ఇలా చాలా చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకుంది.యినప్పటికీ ఈ అమ్మడుకు తెలుగులో అంతగా అవకాశాలు రాలేదనే చెప్పాలి. దీంతో ఈ బ్యూటీ కోలీవుడ్ చెక్కేసి, అక్కడ తన నటనతో , అందంతో ప్రతి ఒక్కరి మనసు దోచేసి, మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. దీంతో ఈ చిన్నదానికి అక్కడ వరసగా ఆఫర్స్ వస్తున్నట్లు సమాచారం.అయినప్పటికీ ఈ అమ్మడుకు తెలుగులో అంతగా అవకాశాలు రాలేదనే చెప్పాలి. దీంతో ఈ బ్యూటీ కోలీవుడ్ చెక్కేసి, అక్కడ తన నటనతో , అందంతో ప్రతి ఒక్కరి మనసు దోచేసి, మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. దీంతో ఈ చిన్నదానికి ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా, షర్ట్ బటన్స్ విప్పేసి, అదిరిపోయే స్టైల్‌లో క్రేజీ లుక్‌లో దర్శనం ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా, బటన్స్ విప్పేసి, అదిరిపోయే స్టైల్‌లో క్రేజీ లుక్‌లో దర్శనం ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# మిల్కీ అందానికి పడిపోవాల్సిందే




మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ఎంత చెప్పినా తక్కువే. తాజాగా ఈ బ్యూటీ ట్రెండీ డ్రెస్‌లో డిఫరెంట్ లుక్‌లో ఉన్న ఫొటోస్ తన ఇన్ స్టాలో షేర్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్‌అందాల ముద్దుగుమ్మ తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం, శ్రీ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ అనతి కాలంలో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించుకుంది.అందాల ముద్దుగుమ్మ తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం, శ్రీ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ అనతి కాలంలో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించుకుందిహ్యాప్పీడేస్ మూవీతో మంచి క్రేజ్ సొంతం చేసుకొని అక్కినేని నాగచైతన్య సరసన 100% లవ్ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక ఈ మూవీ తర్వాత తమన్నాకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి.హ్యాప్పీడేస్ మూవీతో మంచి క్రేజ్ సొంతం చేసుకొని అక్కినేని నాగచైతన్య సరసన 100% లవ్ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక ఈ మూవీ తర్వాత తమన్నాకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి.ముఖ్యంగా రామ్ చరణ్, అల్లు అర్జున్, ప్రభాస్, జూనియర్ ఎన్టీ ఆర్ ఇలా ప్రతి ఒక్కరి సినిమాలో ఛాన్స్ కొట్టేసి, అందరి స్టార్ హీరోల సరసన ఆడి పాడింది. కొన్ని రోజుల పాటు తెలుగు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది ఈ ముద్దుగుమ్మ.ముఖ్యంగా రామ్ చరణ్, అల్లు అర్జున్, ప్రభాస్, జూనియర్ ఎన్టీ ఆర్ ఇలా ప్రతి ఒక్కరి సినిమాలో ఛాన్స్ కొట్టేసి, అందరి స్టార్ హీరోల సరసన ఆడి పాడింది. కొన్ని రోజుల పాటు తెలుగు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది ఈ ముద్దుగుమ్మ.ఇక తర్వాత తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ చెక్కేసిన విషయం తెలిసిందే. అక్కడ పలు సినిమాలు, స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది.ఇక తర్వాత తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ చెక్కేసిన విషయం తెలిసిందే. అక్కడ పలు సినిమాలు, స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా, జీన్స్ తో ప్రత్యేకంగా తయారు చేయించిన డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ తన వైపుకు లాక్కుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా, జీన్స్ తో ప్రత్యేకంగా తయారు చేయించిన డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ తన వైపుకు లాక్కుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# హీరోయిన్‌ని జుట్టు పట్టుకోని లాగిన ప్రదీప్ రంగనాథన్



తమిళ యంగ్ హీరో, దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ () తన సహనటి మమితా బైజు () జుట్టు పట్టుకుని లాగాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు హీరోయిన్‌గా ప్రదీప్ హీరోగా నటించిన తాజా చిత్రం 'డ్యూడ్' (). తమిళంతో పాటు తెలుగులో ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తెలుగులో ప్రీ రిలీజ్ వేడుకను ఏర్పాటు చేశారు మేకర్స్. అయితే ఈ వేడుకలో యాంకర్ ఫన్నీ టాస్క్ ఇవ్వగా.. ప్రదీప్ రంగనాథన్ తన సహనటి మమితా బైజు జుట్టును పట్టుకుని కొద్ది దూరం లాగాడు. దీంతో ఈ వీడియో వైరల్‌గా మారింది. అయితే ఈ వీడియోపై కొందరూ నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. మరికొందరూ ప్రదీప్‌కి మద్దతుగా నిలుస్తున్నారు. మమితా బైజుకి లేని ఇబ్బంది మీకు ఎందుకు అంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు.

# ఒక్క చుక్క రక్తం చిందించకుండా ఎమోషనల్ వార్




మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. అందరికీ హాయ్. ఈరోజు చాలా బాధగా ఉంది. ఒక ఏడాదిగా చాలా రాడికల్ అండ్ ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాను. ఒక వింత మనిషి బుర్రలో బతుకుతున్నాను. ఎల్లుండి సినిమా రిలీజ్ కాబోతుంది. వరుణ్ అనే క్యారెక్టర్ కి గుడ్ బై చెప్పేయాలి. నేను ఎందుకు ఆ క్యారెక్టర్ గురించి అంత పర్టికులర్ గా చెప్తున్నాను అంటే సినిమా చూస్తున్నప్పుడు మీకు అర్థం అవుతుంది. వెరీ ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్. అందుకే లాస్ట్ టైం వరుణ్ లాగా ఉందామనుకుంటున్నాను. అందుకే తన దగ్గరికి వెళ్లి తన షర్ట్ కూడా తీసుకొచ్చాను. వరుణ్ నాకు రెండు కండిషన్స్ పెట్టాడు. ఇక్కడున్న ఆడపిల్లలు అందరితో మాట్లాడమన్నాడు. అమ్మాయిలతోనే సృష్టి మొదలైంది. మేము మీ ముందు చాలా నిమిత్త మాత్రులం. మేము ఏదైనా చిన్న తప్పు చేసినా మీరు పెద్దమనుసు చేసి క్షమించేయాలి. మీరు గొప్ప మేము గొప్ప అని డిస్కషన్ లేదు. మీరే గొప్ప. మీ వల్ల మేము గొప్ప. ఇప్పుడు బాయ్స్ తో మాట్లాడదాం. ఎప్పుడైనా ఒక అమ్మాయి మీ మనసు విరగ్గొట్టి వెళ్లిపోతే వెళ్లిపోనివ్వండి. లేదు అలా కాదు ఆమె వెంట పడితే మాత్రం మీ మీద మీకున్న మర్యాద పోతుంది. అబ్బాయిలకి సెల్ఫ్ రెస్పెక్ట్ ఎవరెస్టులో ఉండాలి.మనసు విరుగుతుంది, బాధేస్తుంది. రానివ్వండి. అసలు కథ అక్కడే మొదలవుతుంది. అప్పుడు వరుణ్ లాంటివాడు మీ నుంచి బయటకు వస్తాడు. మన ఎమోషన్స్ మన కంట్రోల్ లో ఉండాలని అర్థమవుతుంది. పవర్ కంట్రోల్ మనసులో మెయింటైన్ అవ్వాలి. ఇంకేమైనా డౌట్లు మిగిలిపోయి ఉంటే అక్టోబర్ 17న థియేటర్స్ కి వచ్చి తెలుసు కదా సినిమా చూడండి. ఈ సినిమాలో వరుణ్ అనే క్యారెక్టర్ ఒక్క చుక్క రక్తం చిందించకుండా ఎమోషనల్ వార్, సైకలాజికల్ వైలెన్స్ ని జనరేట్ చేస్తాడు. అది నా ప్రామిస్ .బెర్ముడా ట్రయాంగిల్ మీద నుంచి షిప్ వెళ్లిన ఎయిర్ క్రాఫ్ట్ వెళ్ళినా దానిలోకి లాగేసుకుంటుంది. తెలుసు కదా కూడా అలాంటి లవ్ ట్రయాంగిల్. ఈ సినిమా చూసిన వాళ్ళందరినీ కూడా అది లాగేస్తుంది. వరుణ్ క్యారెక్టర్ కి గుడ్ బై చెప్పడం నిజంగా బాధగా ఉంది. అందరికీ దీపావళి శుభాకాంక్షలు. పండక్కి నాలుగు సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ప్రియదర్శి మిత్రమండలి, కిరణ్ అబ్బవరం కే ర్యాంప్, ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్, సిద్దు జొన్నలగడ్డ తెలుసు కదా. మంచి సినిమా విన్ అవ్వాలని కోరుకుంటున్నాను.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794